నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 24
శనివారం, అక్టోబర్ 18, 2025 , పేజీలు - 12 వెల: 2/-

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు



**తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం**

**2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం**

**భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం**

**వాషింగ్టన్,అక్టోబర్ 17:** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది.

మిగతా2లో...

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

**ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు**

**భారీగా ఆయుధాలు అప్పగింత**

**వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం**



**రాయపూర్, అక్టోబర్ 17:** మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47

మిగతా2లో...

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

**బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్**

**బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే**

**దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి**

**బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి**



**ఖమ్మం,అక్టోబర్17:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడు తూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేష న్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి

మిగతా2లో...

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం




## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

**ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు**

**గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా**







## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

**- ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి**

హైదరాబాద్,అక్టోబర్17:బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించ నున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు

మిగతా2లో...

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

**వందరోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష**

**జాలర్లకు మేలు చేసే నిర్ణయాలపై పవన్ ఆరా**



**అమరావతి, అక్టోబర్ 17:** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.. మత్స్య సంపద పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలపై శుక్రవారం) పవన్ కల్యాణ్

మిగతా2లో...

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

- పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
- రాష్టానిికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్17:** రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను

మిగతా2లో...

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

- సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్17:** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో

మిగతా2లో...



## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ


**- ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్**

**హైదరాబాద్,అక్టోబర్17:** బీసీ రిజర్వేషన్ల పరిరక్షణెలిధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస చైర్మన్

మిగతా2లో...

## భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

**- ఐఎఎస్‌లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేత**



## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

(మొదటి పేజీ తరువాయి)

రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

## కోటా కోసం పోరుబాట.. నేడే బీసీల బంద్

- 42% రిజర్వేషన్ సాధనకు 'బంద్ ఫర్ జస్టిస్'
- విజయవంతం చేయాలని బీసీ జేఏసీ పిలుపు
- ఇప్పటికే పార్టీలు, కుల, ప్రజాసంఘాల మద్దతు
- బీసీ కోటా కోసం సీపీఎం రాజ్‌భవన్ ముట్టడి
- బంద్‌కు మద్దతుగా ఆటో ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబర్17:** రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు అంతా సిద్ధమయ్యారు. అఖిలపక్షాలు మద్దతు తెలిపాయి. కుల, ప్రజాసంఘాలు సంఘీభావంగా నిలిచాయి. బంద్ విజయవంతం కోసం ఊరూరా బీసీ ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. బంద్‌లో పాల్గొనాల్సిందిగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం మరింత ఊపునిచ్చినట్టయింది. దీంతో శనివారం నిర్వహించనున్న బంద్ వాతావరణం శుక్రవారం నుంచే కనిపించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట బీసీ సంఘాల జేఏసీ శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్ పిలుపుతో సకలజనుల మద్దతు వెల్లువెత్తుతున్నది. బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించగా, సుప్రీంకోర్టులో సర్కార్‌కు చుక్కెదురైంది.

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ఎలాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు.

## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

- 26మంది కొత్త మంత్రుల ప్రమాణం
- క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు చోటు



**గాంధీనగర్,అక్టోబర్ 17:** గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారం 26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా పక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

**హైదరాబాద్, అక్టోబర్ 17:** తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయ స్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్య గోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తన క్యాంపు కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖపట్నం శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. మత్స్యకారుల్లో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించడానికి గల అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు తమ సమస్యలని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి వందరోజుల ప్రణాళిక చేపట్టారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలని అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం, తదితర అంశాలపై విశాఖపట్నం సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు.

## అటవీ అధికారులపై గిరిజనుల దాడి

**భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్17:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు

# బకాయిలకోసం సత్తుపల్లి పాల కేంద్రంలో పాడి రైతుల ఆందోళన






**చర్చ, సత్తుపల్లి:**పట్టణంలోని పాల కేంద్రం వద్ద పాడి రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. పాలకేంద్రంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి తమకు రావలసినటువంటి లక్షల రూపాయలు బకాయిలను వెంటనే చెల్లించాలని పాడి రైతులు పాల కేంద్రం కార్యకలాపాలను అడ్డుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. నెలలు తరబడి రైతులు పాలను సేకరించి పాల కేంద్రానికి తరలిస్తున్నప్పటికీ బిల్ షీట్స్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, తాము తోటి రైతుల నుండి పాలను సేకరించి ప్రతిరోజూ సత్తుపల్లి పాల కేంద్రానికి తెచ్చి పోస్తున్నామని, అలా సేకరించి పోసిన పాలకు ఏరోజుకారోజు బిల్ షీట్స్ ఇవ్వవలసి ఉండగా నెలల తరబడి తత్సారం చేసి తాము పోసిన పాలకంటే తక్కువ లీటర్ల పాలు బిల్ షీట్స్‌లో నమోదు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. గతంలో పాడి రైతుల నుండి పాలకేంద్రంలో పాలు సేకరించిన విజయ డైరీ యాజమాన్యం తప్పుకున్న విషయం కానీ, పాలకేంద్రాన్ని ప్రైవేటు వారికి పాడి రైతుల నుండి పాల సేకరణ నిమిత్తం అప్పగించిన విషయం కానీ ప్రతిరోజూ పాలకేంద్రానికి తెచ్చి పోస్తున్న పాడి రైతులమైన తమకు మాట మాత్రమైనా చెప్పలేదని ఆరోపించారు. తమకు ఏప్రిల్ నెల నుండి రావలసిన పాల బకాయి డబ్బులు లక్షల రూపాయలు ఇంతవరకూ ఇవ్వలేదని, జీఎం, డిడి, మేనేజర్ తదితర ఉన్నతాధికారులను ఫోన్‌లో సంప్రదించించే ప్రయత్నం చేసినా వారు సమాధానం ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి పోలీస్ అధికారులు ఆందోళనలు జరుగుతున్న పాల కేంద్రం వద్దకు వచ్చి పాడి రైతులు వారికి రావలసిన పాల బకాయి డబ్బులు పై అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కారం చేసుకోవాలని సూచించడంతో ఆందోళనను విరమింపజేశారు. ఈ ఆందోళనకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావులు సంఘీభావం తెలిపారు. పాడి రైతులకు న్యాయం జరిగే వరకూ ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఎం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల సురేష్, కొత్తపల్లి రమేష్, ఆకుటి సత్యనారాయణ, వి.సునీల్, పుచ్చకాయల రోజా, విహెచ్ నరసింహారావు, సత్తుపల్లి, రుద్రాక్షపల్లి, కిష్టారం, కాకర్లపల్లి, బుగ్గపాడు తదితర గ్రామాలకు చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఆరుగురు అరెస్ట్

- నిందితుల రిమాండ్
- వివరాలు వెల్లడించిన సీఐ శ్రీహరి






**చర్చ, సత్తుపల్లి:**గంజాయిని వినియోగిస్తూ ఆరుగురు యువకులు పట్టుబడిన సంఘటన సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. సత్తుపల్లి పట్టణ సీఐ టి.శ్రీహరి శుక్రవారం కేసు పూర్వాపరాలను మీడియాకు తెలియజేశారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు గంజాయి కేసుల్లో ఉన్న జుంజునూరి సింహాద్రి కారుమంచి రంజిత్ తమ స్నేహితులైన మధిరకు చెందిన సూర్యదేవర రాజేష్, ఏలూరుకు చెందిన అశోక్‌తో కలిసి ఒరిస్సాలోని మధు వద్ద గంజాయి కొనుగోలు చేసి సత్తుపల్లి కి తరలించారన్నారు. రాజేష్, అశోక్, సింహాద్రి వద్ద ఉన్న గంజాయిని సింగపోగు శ్రీనాథ్, రాయల పవన్, కారుమంచి రంజిత్, కారుమంచి రక్షక, మారెళ్ళ స్వామి, బాచిలకు విక్రయించారు. ఈ క్రమంలో అందరూ కలిసి సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామ స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ సమీపంలో గంజాయి వినియోగిస్తున్నట్లు తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించగా ఆరుగురు యువకులు పట్టుబడ్డారని తెలిపారు. వారి వద్దనుంచి 320 గ్రాముల గంజాయి, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, పరారీలో ఉన్న వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పట్టుబడిన ఆరుగురిని సత్తుపల్లి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో ఎవరైనా గంజాయి కొనుగోలు, అమ్మకాలు చేసినా, గంజాయి వినియోగించినా వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అటువంటి వారి సమాచారం ఇస్తే తగిన రివార్డు ఇస్తామని సీఐ టి శ్రీహరి తెలిపారు.

# స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్








**చర్చ:- కరీంనగర్ :**కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ గారు ఈ రోజు స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.
ఇంతకుముందు పోలీస్ కమీషనర్ గారి నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ గారు పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా సీపీ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ గారు అధికారికంగా ప్రారంభించారుఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్ , మాధవి, యాదగిరిస్వామి , వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల బంద్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంపూర్ణ మద్దతు




**చర్చ :- కరీంనగర్ :**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాబీసీ సంఘాలు బంద్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతుప్రకటిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,సెంటర్ కమిటీ సభ్యుడు అంబటి జోజి రెడ్డి తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జోజి రెడ్డి మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 18న బంద్ జరపాలని బీసీ కుల సంఘాలు నిర్ణయించడం జరిగింది అనికావున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ
ఈ బంద్ లో మా పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు.. బీసీ సంఘాల నాయకుడు బిజెపి రాజ్యసభ సభ్యుడుఆర్ కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడిపార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే విధంగా ఒత్తిడి తీసుకోవాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం అయ్యేవిధంగా పోరాటం చేయాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.బీసీ సంఘాలతో కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జోజి రెడ్డి అన్నారు... కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కొత్త డ్రామాకు తేదా లేపి పార్టీ పరంగా, మరియు పాత రిజర్వేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.. బీసీల హక్కుల సాధన కోసం ఈ నెల 18వ తేదీన నిర్వహించబడుతున్న బీసీల బంద్‌కుపార్టీ తరఫున పూర్తిస్థాయి మద్దతు అందజేస్తామని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రజలను బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని కోరారు.ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఈ బంద్ ద్వారా ప్రభుత్వం బీసీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జోజి రెడ్డి డిమాండ్ చేశారు.

# కోడెలను సంరక్షించి.. వ్యవసాయానికి వినియోగించాలి

- పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- అర్హతలు ఉన్న వారికే 102 జతల జీవాల పంపిణీ
- కలెక్టర్ ఎం. హరిత



**చర్చ :- కరీంనగర్ వేములవాడ :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి అందించే కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల లో రైతులకు శుక్రవారం కోడెలను ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విప్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్వామి వారికి కోడెలను కట్టే సంస్కృతి వేములవాడ రాజ రాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి అనుమతి ఇచ్చిందని, అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే భక్తులు పాలు మరిచిన తర్వాత జీవాలను అందజేయాలని విప్ కోరారు.

**కోడెల పంపిణీని పరిశీలించిన కలెక్టర్**

కలెక్టర్ ఎం హరిత మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు వాటిని వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి కోడెలను పంపిణీ చేశారు. మొత్తం 102 జతల కోడెలను పంపిణీ చేశారు.
కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పత్రికా యాజమాన్యంపై వేధింపులకు నిరసనగా ధర్నా





**చర్చ, అశ్వారావుపేట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాక్షి మీడియాపై కక్ష సాధింపు చర్యలకు నిరసనగా అశ్వారావుపేటలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. పోలీసుల నిర్బంధఖాండను ఖండిస్తూ బిఆర్‌యస్, బీసీ జెఏసి నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ధర్నా చేశారు. స్థానిక వివేకానంద కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణా తల్లి విగ్రహానికి, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి పత్రికా స్వేచ్ఛని హరిస్తున్న వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛని హరించడం సిగ్గు సిగ్గు అంటూ పలు రాజకీయ పార్టీల నేతలు జర్నలిస్టులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఉద్దేశపూర్వకంగానే ఓ పత్రికపై వివక్ష చూపిస్తున్న ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఉద్యమం తీవ్ర తరమవుతుందని పలువురు నాయకులు హెచ్చరించారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి





**నల్గొండ:**నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో 20లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగ్రామ ప్రజల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో నిర్మించిన నూతన పంచాయితీ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామం సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు అవసరమైన నిధులను సమకూర్చి ప్రజల అవసరాలను తీర్చడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.గ్రామస్థులతో మాట్లాడిన మంత్రి,
పంచాయితీ భవనం ద్వారా గ్రామ పరి పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్,ఆర్డీవో అశోక్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పాశం రాంరెడ్డి,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## ఆర్‌సిఐ సంచలన నిర్ణయం పునరావాస నిపుణులకు ఊరట డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి

- సీఆర్‌ఆర్ రెన్యువల్ గడువు 5 నుండి 7 సంవత్సరాలకు పెంపు



**చర్చ :- కరీంనగర్ :**పునరావాస రంగ నిపుణులకు పెద్ద ఊరటనిచ్చే విధంగా సెంట్రల్ రిహాబిలిటేషన్ రిజిస్టర్ రెన్యువల్ గడువును 5 సంవత్సరాల నుండి 7 సంవత్సరాలకు పొడిగించిన పునరావాస మండలి చైర్‌పర్సన్ కు అసోసియేషన్ ఆఫ్ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఆర్‌ఆర్ రెన్యూవల్ గడువు 7 సంవత్సరాలకు పెరగడం ద్వారా దేశవ్యాప్తంగా లక్ష మంది కి పైగా సైకాలజిస్టులు, స్పెషల్ ఎడ్యుకేటర్లు, థెరపిస్టులు ప్రయోజనం పొందారని, ఈ నిర్ణయం ద్వారా పునరావాస నిపుణుల రెన్యువల్ ప్రక్రియలో ఉన్న ఇబ్బందులు తొలగి నిరంతర అభ్యాసంపై మరింత దృష్టిని సారించి వారు తమ సేవా కార్యక్రమాలను కొనసాగించే అవకాశం ఉందని, ఇప్పటికే చెల్లుబాటు గడువుతో ఉన్న పునరావాస నిపుణులకు ఆటోమేటిక్‌గా రెండు సంవత్సరాల పొడిగింపు లభించిందని దీనిని పునరావాస నిపుణులు ఆన్లైన్లో తమ పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యి సరిచూ సుకోవ చ్చని, ఇకపై రె ను ్యవల్ చేసుకోవడానికి నిర్ణీత ఫీజు నుండి మిన హాయింపు కూడా ఇచ్చినట్లు తెలిపారు.

## 62 మందికి సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.17.46 లక్షలు మంజూరు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చర్చ :- కరీంనగర్ :**శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 17లక్షల 46వేల రూపాయలు మంజూరైనట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. 20 విడుతలో




మంజూరైన ఈ చెక్కులను శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శంకరపట్నం మండలానికి ఇప్పటి వరకు సీఎంఆర్‌ఎఫ్ కింద 1005 మందికి 2,50,13,000 రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ పేదలను వైద్యపరంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎంఆర్‌ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తున్నదన్నారు.

## బీసీ బంద్‌కు బిఆర్ఎస్ మద్దతు



చర్చ, వైరా: 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణలో బీసీ సంఘాలు చేపట్టిన నేటి రాష్ట్ర వ్యాప్త బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్‌లో పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చార. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తుందని చెప్పారు. ఈ బందులో కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రగతి రథచక్ర అవార్డుల గ్రహీతలకు సన్మానం





చర్చ, సత్తుపల్లి:రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్ర అవార్డుకు ఎంపికైన సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఉద్యోగులకు ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్ , ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ.సరిరాం అవార్డులను ప్రదానం చేశారు. సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన కండక్టర్లు బి. బాలరాజు, జి. విజయరాణి, టిమ్ డ్రైవర్ కె. ఉపేందర్, హెచ్‌బీ డ్రైవర్ కె.ఎ. కృష్ణలను సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత ప్రశంసా పత్రాలను అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఖమ్మం రీజియన్ స్థాయిలో సత్తుపల్లి డిపోను ముందంజలో ఉండే విధంగా కృషి చేసిన ఉత్తమ ఉద్యోగులను డీఎం సునీత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన





చర్చ, సత్తుపల్లి :తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట నవభారత్ ఐ సెంటర్ వారి సౌజన్యంతో, తల్లాడ విజన్ టెక్నీషియన్ వినోద ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 100 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామాన్ని శిబిరం నిర్వహణకు ఎన్నుకొని సేవలందించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, డాక్టర్ల బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో సేవలందించిన ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ అడ్మినిస్ట్రేటర్ దేవి చందర్‌రావు, విజన్ సెంటర్ కోఆర్డినేటర్ సాయి తేజ,విజన్ టెక్నీషియన్ రాయపాటి వినోద, స్నేహ చైతన్య విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి సారిక గ్రామస్థులకు సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట రామారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, చింతల నరేష్, గాదె కృష్ణారావు, పెరిక కిరణ్, తమ్మిశెట్టి కృష్ణ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తంబళ్ల రమేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులందరూ సంఘటితంగా పాలకులను ప్రశ్నించాలి

- తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్





చర్చ, సత్తుపల్లి:రైతాంగ సమస్యలపై రైతులు సంఘటితం అయి పాలకులను ప్రశ్నించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామంలో ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ కొత్తా సత్యనారాయణ అధ్యక్షతన జరగగా మాదినేని పాల్గొని మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తామని గద్దెనెక్కిన మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిందని అన్నారు. పామాయిల్ రైతులకు మొక్కలు ఆయిల్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం ఇచ్చిన తరువాత దిగుబడి వచ్చే మూడు సంవత్సరాల సమయానికి రాకుండా ఉన్న దుస్థితిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదని, ఆఫ్ టైప్ మొక్కలతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ మహాసభలో రైతుసంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, రావుల రాజబాబు, మండల కార్యదర్శి అర్వపల్లి గోపాలరావు, సీఐటీయూ జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, మల్లూరు చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నేత అర్వపల్లి జగన్మోహన్ రావు, అర్వపల్లి వెంక టేశ్వరరావు, సాయిన్నీ సూరయ్య, ఎలిగినేని రామారావు, దొడ్డా చక్రధర్ రెడ్డి, బేతిని చెన్నారావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, అర్వపల్లి నరసింహారావు, కొత్తా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఎన్నిక



చర్చ, సత్తుపల్లి:ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం వేంసూరు మండల నూతన కమిటిని శుక్రవారం శంభునిగూడెం గ్రామంలో జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొత్తా సత్యనారాయణ, కార్యదర్శిగా అర్వపల్లి గోపాలరావు, ఉపాధ్యక్షులుగా ఎండిమండల వెంకటేశ్వర రావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, దొడ్డా చక్రధర్ రెడ్డి, అర్వపల్లి మోహన్ రావు, వెంకటేశ్వరరావు, బేతిని చెన్నయ్య, రావుల కృష్ణారావులు ఎన్నికయ్యారు.

## పిల్లలలో లోపపోషణ నివారణకు పటిష్ట చర్యలు

- శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి









చర్చ :- కరీంనగర్ : పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు.
శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి సెంటర్ కు రిఫర్ చేసి సాధారణ బరువుకు తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలతోపాటు బాలింతలు కూడా ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సరఫరాలో నాణ్యత ఉంటుందని అన్నారు.చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు చేస్తోందనిఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాంప్రదాయ ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి గారు మాట్లాడిన ముఖ్యాంశాలు

మహారాష్ట్ర :దేశవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లకు ఒకే రకమైన నిబంధనలు ఉన్నాయి. ప్రతిసారి కూడా ఆయా రాష్ట్రాల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సాగు అంచనా నివేదికలు సమీక్షించి, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినటువంటి మార్కెటింగ్ శాఖ, అగ్రికల్చర్ శాఖ, సిసిఐ, రెవెన్యూ విభాగం.. అన్నీ కలిసి పత్తి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్నారు.కేంద్ర ప్రభుత్వం పత్తి రంగాన్ని పటిష్ఠం చేయడం కోసం రూ.600 కోట్లతో “కపాస్ క్రాంతి మిషన్” అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. దూది పింజ లాంగ్ స్టేపుల్ ఉండే విధంగా మెరుగైన పత్తి సాగు చేయాలి, అధిక దిగుబడులు వచ్చేలా శాస్త్రసాంకేతిక పరిశోధన, విస్తరణ పద్ధతులు తీసుకురావాలనే ఆలోచనతో అనేక నిర్ణయాలు తీసుకున్నారు.మహారాష్ట్రలో కొంతమంది రైతులు పత్తి దిగుబడి పెంచే ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారు. ఆ విధానాలను మన రాష్ట్రంలో కూడా అనువైన ప్రాంతాల్లో అమలు చేసి, దిగుబడి పెంచే ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా మహారాష్ట్రలోని అకోలా ప్రాంతంలోని రైతులు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారు. దాని వల్ల పంట దిగుబడి రెట్టింపు అయ్యే అవకాశం ఉంది.ఇప్పటికే అకోలా ప్రాంతంలో పెద్ద ఎత్తున ఈ పద్ధతి అమలులో ఉంది. మహారాష్ట్ర రైతులు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా అధిక సాంద్రత విత్తన పద్ధతిని అనుసరిస్తున్నారు. అంటే తక్కువ స్థలంలో ఎక్కువ విత్తనాలు నాటుతున్నారు. మన రాష్ట్రంలో కూడా వచ్చే సంవత్సరం నుంచి రైతులను ప్రోత్సహించాలనే దృక్పథంతో గతంలో కొంత ప్రయత్నం చేసినా, అది పూర్తి స్థాయిలో విజయం సాధించలేదు. అందువల్ల రైతులను స్వయంగా మహారాష్ట్రకు తీసుకెళ్లి చూపించడం, అవసరమైన విత్తనాలు సమకూర్చడం, రైతులను మోటివేట్ చేయడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖలో చర్చించినప్పుడు వారు సూచించారు.పత్తి కొనుగోలు విలువలను పరిశీలిస్తే.. 2004 నుండి 2014 వరకు 10 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం రూ.24,825 కోట్ల విలువైన 173 లక్షల బేల్స్‌ను సిసిఐ ద్వారా కొనుగోలు చేసింది. కానీ 2014 నుండి గత 10 సంవత్సరాల్లో ఈ మొత్తాన్ని పెంచి రూ.1.37 లక్షల కోట్లను ఖర్చు చేసి 473 లక్షల బేల్స్ కొనుగోలు చేసింది. అంటే ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పత్తి కొనుగోలు మీద కేంద్ర ప్రభుత్వం భారీ స్థాయిలో ఖర్చు చేసింది.మన తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి గత 10 సంవత్సరాల్లో, తెలంగాణఆంధ్ర కలిపి రూ.65 వేల కోట్ల ఖర్చు కేంద్ర ప్రభుత్వం చేసింది. అందులో రూ.58 వేల కోట్ల రూపాయలు తెలంగాణలో, రూ.8 వేల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌లో పత్తి కొనుగోళ్ల మీద ఖర్చు చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో 122 ప్రొక్యూర్మెంట్ సెంటర్స్ అభివృద్ధి చేయబడ్డాయి. ఈ సెంటర్లు దీపావళి తర్వాత ప్రారంభం అవుతాయి. అలాగే రైతులకు సౌకర్యంగా ఉండే యాప్ కూడా దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుంది.
రైతులు దీపావళి నుంచి యాప్‌లో తమ తమ పంటను రెడీగా ఉంచి, అమ్ముకోవాలనుకుంటే, ఆ యాప్‌లో డేట్ బుకింగ్ చేసుకుని తగిన సమయానికి విక్రయించుకోవచ్చు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిఫా ఫార్మ్స్ పద్ధతిలో సహకరించి, పత్తి అమ్మకాలు నిర్వహించాలి. రానున్న రోజుల్లో పత్తి దిగుబడి పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలి. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి, రైతులకు అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉంది.ఈరోజు ఉదయం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కి సంబంధించిన ప్రధాన మూడు సెంటర్లు ు అదిలాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్ లో ఉన్న అధికారులతో పాటు తెలంగాణకు చెందిన వ్యవసాయ అధికారులు, సహకార విభాగం అధికారులతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది.సమీక్షలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ, సిసిఐ ప్రధాన



కార్యాలయానికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే కొన్ని చర్యలు కూడా తీసుకున్నారు.
ఈరోజు యాప్ గురించి రైతులు తెలుసుకోవడానికి కరపత్రాలు ముద్రించి, సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులు, వీడియోల ద్వారా.. రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారుల ద్వారా సమాచారాన్ని పంపిస్తున్నారు.అదేవిధంగా వివిధ పత్రికల్లో యాడ్స్ ప్రచురిస్తున్నారు. కరపత్రాల్లో పత్తి తేమ శాతం ఎంత ఉండాలి, ఆ తేమ శాతానికి అనుగుణంగా ధర ఎంత ఉంటుంది అన్న వివరాలు కూడా ఇచ్చారు. రైతులు ఎక్కడా మధ్యదలారీలకు అవకాశం ఇవ్వకుండా, తమ పంటను నేరుగా సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, మధ్యవర్తుల చేత మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సమాచారాన్ని తెలుగు సహా తొమ్మిది భాషల్లో వీడియోల రూపంలో తయారు చేసి, రైతులను చైతన్యం చేసే కార్యక్రమం చేపట్టారు.ఈ దిశలో రాష్ట్రంలోని రైతులకు మేలు జరుగాలని, వారికి లాభం కలగాలని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది.ఇప్పుడు గ్రామాల్లో యాప్ నమోదు విషయంలో కొంతమంది రైతులకు ఇబ్బందులు వస్తున్నాయి. దానికి సంబంధించి, వ్యవసాయ అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లి రైతులను కలుసుకుని, కరపత్రాలు అందజేస్తూ, ఎవరికైతే యాప్‌లో నమోదు చేయడంలో ఇబ్బంది ఉందో, వారికి సాయం చేస్తున్నారు.ఇప్పుడున్న గ్రామీణ యువత చాలా అవగాహనతో ఉన్నారు ు హైదరాబాద్‌లో ఉన్నవారికంటే ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడుతున్నారు, కాబట్టి వారు ఇతర రైతులకు సహాయం చేస్తున్నారు.రాష్ట్ర మార్కెటింగ్ శాఖ,




వ్యవసాయ శాఖ అధికారులు కలిసి ప్రతి గ్రామానికి వెళ్లి రైతులను మోటివేట్ చేసే కార్యక్రమాన్ని ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నారు.గత పది సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం పత్తి కనీస మద్దతు ధర 100% పెంచడం జరిగింది. ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఒక కమిటీ, అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు, రైతుల ప్రతినిధులు ఉన్న కమిటీలు ఏర్పాటు చేశారు.
ఎక్కడైనా రైతులు మోసపోతున్నారన్నా, ఎలాంటి అనుమానాలు ఉన్నా, ఆ కమిటీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందవచ్చు.
జిన్నింగ్ మిల్స్, మధ్యవర్తులు లేదా దలారీల తప్పిదాలపై కఠిన చర్యలు తప్పవు.మహారాష్ట్రలో ఉన్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను (హై డెన్సిటీ ప్లాంటేషన్ వంటి వాటిని) మన రాష్ట్ర రైతులు కూడా చూడేందుకు రైతులను మహారాష్ట్ర అకోలా ప్రాంతానికి తీసుకెళ్లే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాం.
ఇప్పుడున్న పంట సీజన్ ముగిసిన తర్వాత, మార్చ్ నెల తర్వాత ఈ కార్యక్రమాన్ని సిసిఐ ద్వారా అమలు చేసే ప్రయత్నం చేస్తాం.ఇక నకిలీ విత్తనాల విషయంలో కూడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పలువురి కంపెనీలు, డీలర్షిప్‌లను రద్దు చేయడం జరిగింది.నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోం.రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని వ్యవసాయ మంత్రి తెలిపారు. నకిలీ విత్తనాల పేరుతో ఎవరికైనా అన్యాయం జరిగితే, సంబంధిత కంపెనీలపై యాక్ట్ నమోదు చేసి, డీలర్షిప్ రద్దు చేసి, జైలుకు పంపిస్తున్నాం.
రాష్ట్రంలో 345 జిన్నింగ్ సెంటర్లు ఇప్పటికే నోటిఫై అయ్యాయి, సిసిఐ తో అన్ని ఒప్పందాలు పూర్తయ్యాయి.స్లాట్ బుకింగ్ వంటి అంశాలపై గ్రామ స్థాయిలో అగ్రికల్చర్ ఆఫీసర్లు, పంచాయతీ అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులు కలిసి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.రైతుల సౌకర్యార్థం రూపొందించిన ‘కపాస్ కిసాన్ యాప్’ ద్వారా స్లాట్ బుకింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నాం.
దీపావళి అనంతరం నుంచి రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు. అక్టోబర్ 21 నుండి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా అగ్రికల్చర్, మార్కెటింగ్ అధికారులు రైతుల వద్దకు వెళ్లి ఈ యాప్‌పై అవగాహన కార్యక్రమం చేపడతారు.హై డెన్సిటీ పత్తి సాగు విధానం మహారాష్ట్రలో విజయవంతమైంది, ఆ మోడల్‌ను తెలంగాణలోనూ అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాం.
ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 24 లక్షల మంది రైతులు పత్తి సాగులో పాల్గొంటున్నారు, దేశవ్యాప్తంగా పత్తి దిగుబడిలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది.

## కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





చర్చ :- కరీంనగర్ :రైతుల డిమాండ్ మేరకు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు, గద్దపాక, తాడికల్, కేశవపట్నం గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. తూకాల్లో మోసాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. తేమ పేరిట కోతలు ఉండమన్నారు. రైతులకు నిర్ణీత గడువులోగా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని, ఈ మేరకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. రైతులు ధాన్యం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తేమశాతం తక్కువగా ఉండేటట్టుగా ధాన్యాన్ని ఎండకు బాగా ఆరబోయాలన్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచిందని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గట్టు తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, తాడికల్, గద్దపాక,మెట్ పల్లి గ్రామాల సింగిల్ విండో అధ్యక్షులు మధుకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, పార్టీ నాయకుల బండారు తిరుపతి,మొలంగూరు సదానందం, కీసర తిరుపతి, శంకర్ రెడ్డి, తాడిచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితి నుండి సి పి ఆర్ పద్ధతి ద్వారా వ్యక్తిని కాపాడవచ్చని





చర్చ :- కరీంనగర్ :ప్రాణాపాయ స్థితి నుండి సి పి ఆర్ పద్ధతి ద్వారా వ్యక్తిని కాపాడవచ్చని...ప్రతి ఒక్కరు సి పి ఆర్ పద్ధతి పై అవగాహన పెంచుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఉద్యోగులను ఆదేశించారు. కరీంనగర్ నగరంలోని నగరపాలక సంస్థ ఆవరణలో గల కళాభారతి తో శుక్రవారం రోజు సిపి ఆర్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సమక్షంలో మున్సిపల్ పలు విభాగాల అధికారులు, సిబ్బందికి సిపిఆర్ పద్ధతి పై అవగాహన కల్పించారు. ఒక వ్యక్తి హఠాత్తుగా కుప్ప కూలినప్పుడు... ప్రాణాప్రాయ స్థితి నుండి రక్షించడానికి" కార్డియో పల్మనరీ రీససిటేషన్ చేయాల్సిన పద్ధతి, పాటించాల్సిన జాగ్రత్త చర్యలు మెలకువల పై జిల్లా వైద్యాధికారి, వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. పలు విభాగాలకు చెందిన అధికారులతో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సమక్షంలో సి పిఆర్ పద్ధతి పై మానేక్విన్ మీద మాక్ డ్రిల్ రూపంలో లైవ్ డెమోన్ట్రేషన్ చేశారు. ఉద్యోగులకు సిపిఆర్ టెక్నిక్ పద్ధతులను నేర్పించారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ప్రజలతో మమేకమై.... ప్రజల అవసరాలను తీర్చి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది కార్డియో పల్మనరీ రీససిటేషన్ పద్ధతి మెలకువలను తప్పక నేర్చుకోవాలని పిలుపు నిచ్చారు. వ్యక్తి గండె ఆగిపోయి పడిపోయినప్పుడు సిపిఆర్ మాత్రమే రక్త ప్రసరణను తిరిగి అవయవాలకు పంపించి ప్రాణాలను రక్షించే మార్గం అన్నారు. ప్రస్తుత మన జీవనశైలితో తీసుకునే ఆహారపు అలవాట్లతో....మనకు తెలియకుండానే మనలో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. మన జీవన శైలీలో మార్పులు తెచ్చుకోవాలని.... శారీరక వ్యాయామం లాంటివి అలవాటు చేస్కోవాలని ఉద్యోగులకు సూచించారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకొవాలని.... యోగా వ్యాయామం చాలా ముఖ్యమన్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఉద్యోగుల కోసం త్వరలో ఒక వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీస్కుంటామని తెలిపారు. అధికారులు, సిబ్బంది సిపిఆర్ పై అవగాహన పెంచుకొని ప్రాణాప్రాయ స్థితి లో వ్యక్తులను కాపాడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎ ంహెచ్ ఓ వెంకటరమణ, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహి యుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, విద్య అధికారులు,టౌన్ ప్లానింగ్, సానిటేషన్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 72 గంటల్లో ధాన్యం అమ్మిన డబ్బులు జమ

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- రైతులు సన్నధాన్యాన్ని పండించాలి
- రాష్ట్రంలో అత్యధిక ధాన్యం పండించే జిల్లాలలో నల్గొండ 2 వ
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







నల్గొండ జిల్లా చర్చ :ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులను 72 గంటలు జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు .శుక్రవారం అయన నల్గొండ జిల్లా ,తిప్పర్తి మండలం, కంకణాలపల్లి ,అంతాయ గూడెం, మామిడాలపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేగాక కంకణాలపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యాన్ని తరలించే లారీలను జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు చెల్లించేందుకుగాను 25వేల కోట్ల రూపాయలను క్యాబినెట్ కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బుల కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని, 72 గంటల్లో వారి ఖాతాలలో జమ చేస్తామని, ఒకవేళ డబ్బులు జమ కాకుంటే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా అత్యధికంగా ధాన్యం పండించే రెండవ జిల్లాగా నిలిచిందని, అయితే రైతులు సన్న ధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, ఈ దిశగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ధనవ ంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెదలందరికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నదని, అందువల్ల సన్నబియాని ఎక్కువగా పండించాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో 75% సన్న బియ్యం పండిస్తున్నారని, అందువల్ల నల్గొండ జిల్లాలో సైతం సన్నబియ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా 6600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని,4500 కోట్ల రూపాయలకు ఇటీవలే క్యాబినెట్ అనుమతి తీసుకున్నామని త్వరలోనే టెండర్లు పిలిచి జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు,గ్రామాల నుండి మండలాలకు సింగిల్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు క్యాబినెట్ కూడ అనుమతించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రహదారి, రవాణా సౌకర్యం బాగున్నప్పుడే రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకు వెళ్ళేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 7 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని ,గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు.తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యం లారీలకు జండా ఊపి ప్రారంభించిన సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం మిల్లులు తరలించడం, ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,ఇందుకుగాను ట్రాన్స్పోర్ట్ యజమానులు, లారీల యజమానులు సహకరించాలని,

నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుటీదు లారీల ద్వారా తరలి ంచాలని చెప్పారు.

# కరీంనగర్ తిమ్మాపూర్ (ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని) రామకృష్ణకాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్: 117 బైక్ లు 07 ఆటోలు వాహనాలు స్వాధీనం



చర్చ :- కరీంనగర్ :కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణ కాలనీ లో ఈరోజు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 124 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 117 బైకులు, 07ఆటోలు ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

- **సైబర్ నేరాలపై అవగాహన:**

సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల



1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.

- **మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక:**

మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

- **అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:**

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యక



లాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అంతేకాకుండా షీ టీం మరియు టి సేఫ్ యాప్ గురించి అవగాహనా కల్పించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత మరియు నేరాలను అరికట్టేందుకు , నేర పరిశోధనలో వాటి ప్రాముఖ్యతను వివరించగా , కాలనీ భద్రత కోసం నేను సైతం అంటూ , గ్రామ పెద్దలు 55 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని సీపీ తెలిపారు. స్టేట్ హైవే ను పక్కనే ఆనుకుని రామకృష్ణ కాలనీ ఉన్నందున తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీ తెలిపారు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం తో ప్రజలు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్ , ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్ , బిల్లా కోటేశ్వర్ , ప్రదీప్ , శ్రీలత , పుల్ల య్య , సరిలాల్, ఎల్.ఎం.డి.పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకా ంత్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గ బీసీల చిరకాల కోరిక 42 శాతం రిజర్వేషన్ కోసం జస్టిస్ ఫర్ బంద్ కు పార్టీ పూర్తి మద్దతు

- మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి :బీసీ బిడ్డల చిరకాల కోరిక అయినటువంటి విద్య ఉద్యోగాలతో పాటు రాజకీయ పదవుల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు కావాలని ఏదైతే పోరాటం చేస్తున్నారో ఆ పోరాటం సాధన కొరకు బీసీ బిడ్డల జేఏసీ 18 వ తారీఖున తలపెట్టిన జస్టిస్ ఫర్ బంద్ కు బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని, పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ రేపు బీసీ సంఘాలు తల పెట్టిన జస్టిస్ ఫర్ బందులో పార్టీ శ్రేణులు పాల్గొని బందు విజయవంతం చేయడంలో పాత్ర వహిస్తారని తెలిపారు. ఈ బంద్ సందర్భంగా నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు కూడా అనగా వ్యాపార వాణిజ్య వర్గాలు, పాఠశాలలు, కళాశాలలు, దుకాణ సముదాయాలు అన్నీ కూడా బీసీ బిడ్డలు తలపెట్టిన బందుకు మద్దతు తెలుపుతూ బందులో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పార్టీ వైపు నుండి బీసీ బిడ్డల అభ్యున్నతి ధ్యేయంగా వారు తలపెట్టిన బందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, అదేవిధంగా ఈ కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బీసీ బిడ్డలను మభ్యపెడుతూ వారిని మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా సాధించాల్సింది పోయి కేవలం జీవోలు ఇచ్చి మభ్యపెడుతూ ప్రజలను మాయలో ఉంచేటట్టు చేస్తున్నారన్నారు. ఇటువంటి తప్పుడు ఆలోచనలతో టి ఎంతో కాలం బీసీ బిడ్డలను మోసం చేయ లేరని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిజంగా బీసీ బిడ్డలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉన్నట్లయితే, బీసీల అభ్యున్నతికి, బీసీల జీవితాలలో వెలుగులు నింపేందుకు అవసరమైన బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టే విషయంలో, రాజ్యాం గబద్ధంగా బీసీ బిల్లు సాధించే విషయంలో తమ కర్తవ్యం కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అప్పుడే బీసీ బిడ్డలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. బీసీ బిల్లు సాధించే విషయంలో చేయాల్సిన ప్రకారంగా చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మభ్యపెట్టి, కాలం వెళ్లదీసే ఆలోచన చేస్తున్నందున దానిని తీవ్రంగా ఖండిస్తూ, రేపటి జస్టిస్ ఫర్ బందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు సయ్యద్ ముబీన్ఉద్దీన్, పెంచాల శ్రీధర్, ముఖీమ్, బొడ్డుపల్లి రమేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె. ఫహీమ్ దాదా



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు నేటి రాష్ట్ర బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా అన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వే షన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. రిజర్వేషన్ అమలు, స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కి పంపించినా ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యుమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్, చంద్రగిరి ప్రసాద్, రసూల్ పాషా, రణధీర్, జావిద్,రాకేష్, రౌతు సురేష్, శివ, విజయ్ కాంత్, శ్రీకాంత్, వెంకట్, సోహెల్, అమన్, బాలు, సంజయ్, అభినయ్, చంటి గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బన్ద్‌కు టీడీపీ మద్దతు



చర్చ, అశ్వారావుపేట:తెలంగాణా రాష్ట్ర వ్యాప్త ంగా నేడు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్ర వ్యాప్త బంద్‌కు టీడీపీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కట్రం స్వామిదొర తెలిపారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని గత ఎలక్షన్‌లో కాంగ్రెస్‌కి అనుకూలంగా ఓట్లు వేయించుకొని నేడు సరైనటువంటి మార్గదర్శకాలు లేకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. బంద్‌కు తెలుగుదేశం పార్టీ తరపున పూర్తి మద్ధతు ఉంటుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్ష, కార్య దర్శులు రాష్ట్ర వ్యాప్త బంద్‌లో పాల్గొని బీసీలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రేపు 'శ్రీ రామచంద్ర'లో రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపికలు

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14,17,19 బాల, బాలికల రైఫిల్ షూటింగ్ ఎంపికలు ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలంలోగల శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాల విద్యాశాఖాధికారులు, ఏసిఎల్‌బి పి. శ్రీజ, బి. నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14 క్రీడాకారులు 6వ తరగతి నుండి ఆ పైన చదువుతూ ది.01.01.2012 తరువాత జన్మించిన వారై ఉండాలని, అండర్ 17 క్రీడాకారులు ది.01.01.2009 తరువాత, అండర్ 19 క్రీడాకారులు ది.01.01.2007 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలలో ఎంపికలకు హాజరయ్యేవారు స్టడీ సర్టిఫికేట్, ఫోటోతో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్‌తో రావాలన్నారు. అదేవిధంగా ఆధార్ కార్డ్ , ఒరిజినల్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కూడా తీసుకొని రావాలని సూచించారు. ధృవీకరణ పత్రాలు తీసుకొని రాని వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఎంపికలకు అనుమతించబడరని పేర్కొన్నారు. వివరాలకు 7842266833, 9951274678

నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ప్రకటన విడుదల చేసిన వారిలో పాఠశాలల క్రీడా కార్యదర్శులు వాసిరెడ్డి నరేష్ కుమార్, యాస రామారావులు ఉన్నారు.


# నేడే 18న సిఐటియు పట్టణ మహాసభను




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం: ఈనెల 18న శనివారం ఉదయం 10 గంటలకు, కొత్తగూడెం సీఐటీయూ కార్యాలయంలో జరగబోతుందనీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సిఐటియు కార్మిక హక్కుల కోసం వారి జీతాల పెంపుదాల కోసం సంక్షేమం కోసం నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేస్తూ, కులమతాలకతీతంగా అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా నిలబడి పోరాటం చేస్తుందన్నారు. అన్ని వర్గాల కార్మికులకు అండగా నిలబడుతున్న సిఐటియు మహాసభ ను జయప్రదం చేయాలని అన్నారు. వివిధ రంగాల లో పనిచేస్తున్న కార్మికులు హాజరవుతున్నారని తెలిపారు .సింగరేణి, అంగన్వాడి ,ఆశా వర్కర్లు, ఆటో మొబైల్ వర్కర్లు, ఆటో డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లు, షాప్ ఎంప్లాయిస్ ,పెట్రోల్ బంక్ కార్మికులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, ఆర్టీసీ కార్మికులు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు స్వచ్ఛమిత్ర కార్మికులు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు మున్సిపల్ కార్మికులు తదితర ప్రభుత్వ ప్రైవేటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికులు అందరూ ఈ మహాసభకు హాజరవుతున్నట్లు తెలిపారు ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ , సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి, సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర కరపద్మ తదితరులు పాల్గొన నున్నారు .ఈ మహాసభలో గత రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్మిక వర్గ పోరాటాలలో సాధించిన విజ యాలు తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు తీరు పాలకవర్గాల ప్రభావం కార్మికులపై ఎలా ఉందో సవివరంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకి కార్మిక వర్గ ఐక్యత కోసం కార్మికుల అభ్యున్నతి కోసం కృషి చేసే విధంగా ఈ మహాసభలో నిర్ణయాలు చేయనున్నట్లు వారు తెలిపారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కారి ్మకులకు సరిపడా జీతాలు లేక అనేక ఇబ్బం దులకు గురవుతున్నారని వారి జీతాలు పెం పుదల కోసం ఆకలి బాధలు తీర్చడానికి పోరా టాల రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# చట్టాలపై అవగాహన అవసరం

- సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్




చర్చ :- కరీంనగర్ :న్యాయ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ అన్నారు. అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని డైట్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ కే. వెంకటేష్ మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మోటార్ వెహికల్, బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో యాక్ట్ ఇలాంటి చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలపై అప్రమత్తతో మెలగాలని సూచించారు. రాజ్యాంగం పట్ల విద్యార్థులు అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ చెరుకు ప్రద్యుమ్న కుమార్, డిఇఓ శ్రీరామ్




మొదయ్య, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ఏ. కిరణ్ కుమార్, డైట్ కాలేజీ ఇబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి




**చర్చ, మణుగూరు:** గత ఉద్యమాల సమీక్ష, నూతన కర్తవ్యాలకై వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జై గణేష్, జిల్లా అధ్యక్షులు వి.విజయ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపనకై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రిని కేటాయించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. గురుకులాలలో విష ఆహారం తిని విద్యార్థులు మరణాలపాలవుతు న్నారని, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. సమస్య ఉత్పన్నమైయినప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షించడం తప్ప పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసిందని, విద్యారంగా అభివృద్ధిలో గిరిజన ప్రాంతం అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంపదను తరలించుకోవడమే తప్ప ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనలో పాలకులు లేరన్నారు. రాష్ట్ర నాలుగవ మహాసభ జిల్లా విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే. ప్రమీల, పి. సరోజినీ, కేశవర్ధన్, సంతోష్, లోకేష్, ప్రణయ్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై ఆయిల్ ఫెడ్ ఆంక్షలు

- ప్లాంట్ విజిట్‌కు అనుమతులుండాలని సర్క్యులర్ జారీ
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు
- తిరిగి సవరించిన సర్క్యులర్ జారీ చేసిన యాజమాన్యం



Telangana Co-operative Oilseeds Growers' Federation Ltd.
తెలంగాణ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్
9th FLOOR, PARISRAMA BHAVAN, BASHEER BAGH, HYDERABAD-500 004
Phone: 040-23235501/02, Email: info@tgoilfed.in
www.tgoilfed.in

TGOILFED

No.HRD/Circulars/126/2024-25, Date.17.10.2025

CIRCULAR

Sub:_TGOILFED - Permission to be obtained – To visit premises of TGOILFED Nurseries & Factories – Revised Orders issued - Reg.


Ref No: HRD/Circulars/126/2024-25 dated 04.10.2025.

Reference to the earlier order dated 04.10.2025, it is revised that prior permission is required to visit the premises of TGOILFED.

Hence, all the District In-charges / Managers /OICs of TGOILFED are instructed to follow the above instructions.

Managing Director
TGOILFED

To
All the District In-charges and Factory Managers/OICs.



తెలంగాణ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్
తెలంగాణ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్
9th FLOOR, PARISRAMA BHAVAN, BASHEER BAGH, HYDERABAD-500 004
ఫోన్: 040-23235501/02, ఇమెయిల్: info@tgoilfed.in
www.tgoilfed.in

నం.HRD/సర్క్యులర్లు/126/2024-25, తేది.04.10.20205

వృత్తాకార

విషయం:_TGOILFED ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా కొంతమంది బయటి వ్యక్తులు / ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా వ్యక్తులు TGOILFED నర్సరీలు, ఫ్యాక్టరీలు & OPS ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్నట్లు గమనించబడింది - సూచనలు - జారీ చేయబడింది -Reg.

TGOILFED నర్సరీలు మరియు కర్మాగారాల ప్రాంగణంలోకి అనధికార వ్యక్తులు / ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మరియు వ్యక్తులు ముందస్తు అనుమతి లేకుండా ప్రవేశించడం గమనించబడింది మరియు ఇది సాధారణ పనులకు అంటే రోజువారీ నర్సరీ కార్యకలాపాలకు మరియు కర్మాగారాలలో ఉత్పత్తి కార్యకలాపాల సమయంలో ఆటంకాలకు కారణమవుతోంది.

ఈ విషయంలో, TGOILFED ఉన్నత అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాతో సహ అనధికార వ్యక్తులు మరియు బయటి వ్యక్తులు TG-OILFED నర్సరీలు / కర్మాగారాల్లోకి అనుమతించబడరని ఇందుమూలంగా ఖచ్చితంగా సూచించబడింది.

అందువల్ల, అప్పారావుపేట, అశ్వారావుపేట & నర్మెట్టలోని TGOILFED కర్మాగారాల అన్ని జిల్లా ఇన్-ఛార్జ్‌లు / మేనేజర్లు (టెక్) పైన పేర్కొన్న సూచనలను ఖచ్చితంగా పాటించాలని మరియు పైన పేర్కొన్న సూచనల యొక్క ఏదైనా విచలనం లేదా నిర్లక్ష్యం తీవ్రంగా పరిగణించబడుతుందని మరియు బాధ్యతాయుతమైన అధికారులపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించబడతాయని సూచించబడింది.

**చర్చ, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని అప్పారావుపేటలోగల రెండు ఆయిల్‌ఫామ్ పరిశ్రమల్లోకి అనుమతులు లేనిదే లోనికి ప్రవేశించరాదంటూ ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శంకరయ్య పేరిట ఈనెల 4వ తేదీన ఒక సర్క్యులర్ విడుదల చేసారు. ఆయిల్ ఫెడ్ నర్సరీలలోకి గాని, పరిశ్రమలలోకిగాని ప్రైవేటు వ్యక్తులకు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అనుమతి లేనిదే ప్రవేశించవద్దని, అనుమతి లేకుండా వస్తే చర్యలు తీసుకొనబడతాయని పంపిన సర్క్యులర్ తీవ్ర చర్చనీయాంశమైంది. ఇదే విషయమై స్థానిక అశ్వారావుపేట, దమ్మపేట మీడియా ప్రతినిధులు, రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయిల్ పామ్ రైతులకు, పరిశ్రమకు మధ్య వారధిలా ఉన్న మీడియపై ఈ ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని రైతులు కూడా ప్రశ్నిస్తున్నారు. మీడియా ద్వారా ఆయిల్ ఫెడ్ ప్రగతిని నాలుదిశల వ్యాపింపజేసినప్పుడు లేని ఆంక్షలు ఇప్పుడు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. గత రెండురోజుల క్రితం అయిల్ ఫెడ్‌లో రికవరీ శాతం గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం చేత మంచి గుర్తింపు పొంది సత్కారాలు అందుకున్న విషయాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసింది కూడా ఈ మీడియా అనేది గుర్తుంచుకోవాలని కొందరు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరి మెప్పు కోసం ఆయిల్ ఫెడ్ ఇలాంటి నిర్ణయం తీసుకొందో అర్థం కావడం లేదని అనుకుంటున్నారు. ఆయిల్ ఫెడ్ లో జరిగే అక్రమాలు బయటకు రాకుండా మీడియాని దూరం పెట్టి వారి కార్యకలాపాలు చక్కబెట్టుకోవాలని చూస్తున్నట్టుగా ఈ సర్క్యులర్ ఉందని కొందరు రైతులు చరిచుకుంటున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ గంగా రాఘవరెడ్డి తదితరులు వచ్చినప్పుడు మీడియాకు అనుమతులు లేకుండా ఎలా వెళ్తారని మీడియా మిత్రులు పలు గ్రూప్‌లలో చర్చించు కుంటున్నారు. కాగా నేడు జరిగే తుమ్మల పర్యటనకు మీడియా దూరంగా ఉంటుందని తెలుసుకున్న ఆయిల్ ఫెడ్ అధికారులు హుటాహుటిన 04వ తేదీన విడుదల చేసిన సర్క్యులర్‌ని సవరిస్తూ శుక్రవారం కొత్త సర్క్యులర్‌ను మీడియాకు విడుదల చేశారు. ఇందులో కూడా అనుమతులు తప్పనిసరి అనే ఉండటం కొసమెరుపు.

## ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

- అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుమ్మడి నరసయ్య
- ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ధాన్యంతోపాటు పత్తి చేతికి అందుతున్న తరుణంలో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్ ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షంలు డిమాండ్ చేశారు. ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుర్ర వెంకన్న అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న పంటలతోపాటు అన్ని రకాల పంటలను కొనుగోలు చేయటానికి మండల కేంద్రాలలో విస్తృతంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు చెల్లించడంలో, ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని అదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రెండు లక్షల రైతుల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయకపోవడంతోపాటు సన్న ధాన్యానికి రూ.500 పెండింగ్ బోనస్‌ను నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకవైపు ధాన్యం మరోవైపు పత్తి పంట చేతికొస్తుండడంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతుల నుండి అందినకాడికి దండుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి సాగుచేసిన రైతులకు యూరియా కొరతతో పాటు చీడ పీడలు అధికంగా ఆశించడంతో పెట్టుబడులు అధికమయ్యాయని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తాకిడితో పత్తి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యంతో పాటు పత్తి వంట దిగుబడులు కూడా పెద్ద మొత్తంలో తగ్గే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల నుండి రైతాంగాన్ని ఆదుకోవాలని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపుడి రాము, ఉపాధ్యక్షులు కల్లూరి కిషోర్, సహాయ కార్యదర్శి భానోత్ ధర్మ, కోశాధికారి మాచర్ల సత్యం, తోటకూరి నరేష్, ఈసం శివ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు

- రెండుసార్లు శంకుస్థాపనలు.. ఇంకా ప్రారంభంకాని పనులు
- వర్షాకాలం వస్తే పెనుబల్లికి నిలిచిపోతున్న రాకపోకలు







పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
కొత్తగూడెం డివిజన్
పెనుబల్లి నుండి పాతకొత్తగూడెం రహదారిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం
అంచనా విలువ : రూ. 305.00 లక్షలు నిధులు : CRR (2023-24)
తేది: 06-10-2023
శంకుస్థాపకులు
శ్రీ వనమా వెంకటేశ్వరరావు గారు
గౌ॥ శాసనసభ్యులు-కొత్తగూడెం నియోజకవర్గం
ముఖ్య అతిథులు
శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు గారు
శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ గారు
డా॥ పల్లా రాజేశ్వరరెడ్డి గారు
శ్రీ రేగా కాంతారావు గారు
శ్రీ కోరం కనకయ్య గారు
శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారు
శ్రీ బండి పార్థసారధిరెడ్డి గారు
శ్రీ నామా నాగేశ్వరరావు గారు
శ్రీ తాతా మధుసూదన్ గారు
శ్రీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు
శ్రీ దిండిగల రాజేందర్ గారు
శ్రీ కంచర్ల చంద్రశేఖర్ గారు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణాన్ని, పెనుబల్లి గ్రామాన్ని కలిపే వంతెన శిథిలావస్థకు చేరుకుని ఏళ్లు గడుస్తోంది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన వంతెన ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉండటంతో ఆ లో లెవెల్ వంతెనపై రాకపోకలు సాగించాలంటే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇక సైడ్ ఫిల్లర్లు కూడా పూర్తిగా లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. నేడు పాత కొత్తగూడెంగా పిలువబడే ప్రాంతంలో బ్రిటీష్ కాలంలో నివాస గహాలు ఉండేవి, ఆ పాతకొత్తగూడెం ప్రాంతాన్ని దాటి పెనుబల్లి గ్రామానికి వెళ్లాలంటే గోధుమవాగు దాటి వెళ్లాల్సి ఉంటుంది. ఆ వంతెనకు వద్ద పారే వాగుకు ముందు కొద్దిదూరంలోనే గోధుమవాగు, తెల్లవాగు రెండు కలుస్తాయి. దీంతో ఈ వాగు గుండా నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. ఎన్నో ఏళ్ల క్రితం అప్పటి అవసరాలకు తగ్గట్లుగా లో లెవెల్ వంతెన నిర్మాణం చేశారు. ప్రస్తుతం ఈ వంతెన గుండా ప్రజల రాకపోకల సంఖ్య పెరగడంతో వంతెన పూర్తిగా శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతోంది. పెనుబల్లి గ్రామ ప్రజలు కొత్తగూడెం పట్టణానికి రావాలంటే ఈ వంతెనను దాటుకుని రావాల్సి ఉంటుంది. అదేవిధంగా వ్యవసాయంపై ఆధారపడిన పెనుబల్లి గ్రామానికి ట్రాక్టర్లుతోపాటు ఇతర భారీ వాహనాలు ఈ వంతెన గుండా వెళ్లాల్సి ఉండగా ప్రస్తుతం వంతెన బలహీనంగా ఉండటంతో భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది.

### శంకుస్థాపనలు చేసినా ప్రారంభంకాని పనులు

పెనుబల్లిలోని పాతకొత్తగూడెం రహదారిపై హైలెవెల్ వంతెన నిర్మాణం కోసం 2023లో అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సీఆర్ఆర్ నిధులు రూ.3.05 కోట్ల అంచనా విలువతో శంకుస్థాపన చేశారు. దీంతో వంతెన నిర్మాణం జరుగుతుందని ఆ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అయితే రోజులు గడుస్తున్నా వంతెన నిర్మాణం ప్రారంభం కాలేదు. తిరిగి ఈ ఏడాది మే నెలలో మంత్రి సీతక్క చేతుల మీదుగా రూ.6.50 కోట్ల సీఆర్ఆర్ అంచనా నిధులతో శంకుస్థాపన చేశారు. కాని ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. దీంతో వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని ఆ ప్రాంత వాసులు ఎదురుచూస్తున్నారు.

### వర్షాకాలంలో నిలిచిపోతున్న రాకపోకలు

వర్షాకాలం వచ్చిందంటే గోధుమవాగు పొంగి ప్రవహిస్తుంది. దీంతో పెనుబల్లి లో లెవెల్ వంతెనపై నుండి వాగు పొంగి పొరలడం వల్ల పెనుబల్లి గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయి. వాగు పొంగిన సమయంలో భారీ చెట్ల మొద్దులు వచ్చి ఈ వంతెన వద్ద ఇరుకుక్కపోతున్నాయి. భారీ వరదల కారణంగా ప్రస్తుతం ఉన్న వంతెన బీటలు వారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి హైలెవెల్ వంతెన నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### వర్షాకాలం వచ్చిందంటే భయం భయం: నాగేశ్వరరావు పెనుబల్లి గ్రామస్తుడు

వర్షాకాలం వచ్చిందంటే.. ఎప్పుడు వర్షం పడుతుందో.. ఎప్పుడు వాగులు పొంగుతాయో తెలియని అయోమయ స్థితిలో ఉన్నాము. గత ప్రభుత్వం శంకుస్థాపనలు చేసి వదిలివేశారు. ఈ ప్రభుత్వం 6 కోట్ల నిధులతో మహిళా మంత్రి సీతక్క శంకుస్థాపన చేసినప్పటికీ పనులు మాత్రం ప్రారంభించలేదు. ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. వాగులు పొంగిన ప్రతిసారి మా ఊరికి రాకపోకలు నిలిచిపోతున్నాయి అధికారులు ఇప్పుడైనా చొరవ తీసుకొని వంతెన నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని మేము కోరుతున్నాము.

## అవుట్‌సోర్సింగ్ కార్మికుల ఆందోళన



**చర్చ, భద్రాచలం:** తమ జీతాలను తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ ఐటీడీఏ అవుట్‌సోర్సింగ్ కార్మికులు తమ ఆందోళనను ఉధృతం చేశారు. గత 36 రోజులుగా ఐటీడీఏ ప్రాంగణంలో శాంతియుతంగా నిరసన దీక్షలు చేస్తున్న వారు, శుక్రవారం తమ నిరసనను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు మార్చారు. కార్యాలయం ఎదుట బైఠాయించిన కార్మికులు, ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని నినాదాలు చేశారు. నెల రోజులకుపైగా తాము దీక్ష చేస్తున్నా అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్మిక సంఘాల నాయకులు మాట్లా డుతూ గత 36 రోజులుగా కుటుంబాలను వదిలి కార్మికులు ఇక్కడ నిరసన తెలుపుతున్నారన్నారు. నిత్యావసర ధరలతో కార్మికులకు వస్తున్న జీతాలు ఏమాత్రం సరిపోవడం లేదని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ ప్రాంగణంలో చేస్తున్న దీక్షను అధికారులు పట్టించుకోకపోవడంతో, వారి సమస్యను స్థానిక ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేందుకే క్యాంప్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగినట్లు వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను అంగీకరించి, జీతాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని ఔట్సోర్సింగ్ కార్మికులు కోరుతున్నారు.

## బహద్దూర్ ఖాన్ పేట్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్

- అందరికీ పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**చర్చ :- కరీంనగర్ :** కరీంనగర్ రూరల్ మండలం బహద్దూర్ ఖాన్ పేట్ లో పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నగరంలోని అన్ని డివిజన్లలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇస్తామని ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకుని భూమిఉండి అర్హత కలిగిన వారికి ఏదైనా కారణం చేత ఇల్లు మంజూరు కాకపోతే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గానికి 3500 ఇళ్లు నిర్మించి ఇస్తామని కరీంనగర్ నియోజక వర్గంలో ఇంకా పూర్తి కాలేదని అర్హులకు అవకాశం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. లబ్ది దారులు ఆకుల రమ్య రవీందర్ కుటుంబ సభ్యులకు నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, గుర్రం బాపురెడ్డి, బూర్గు తిరుపతి గౌడ్, బుర్ర స్వామి గౌడ్, బుర్ర నారాయణ గౌడ్, కూర నరేష్ రెడ్డి, పల్ల ఆంజనేయులు, తప్పట్ల ఆంజనేయులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపు కాపాడుకుందాం ఎస్పీ రోహిత్ రాజు సూచనలు

- జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉచిత కంటి పరీక్షా శిబిరం










**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం పోలీసు అధికారులు, సిబ్బంది , వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ కంటి చూపును కాపాడుకోవడానికి సరైన పోషకాహారం తీసుకోవడం, స్క్రీన్ సమయాన్ని తగ్గించడం, సరైన లైటింగ్‌లో పనిచేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి," అన్నారు. మొబైల్ ఫోన్ వినియోగం పెరుగుతోందని, దానివల్ల కంటి చూపులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అందరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. కంటి పరీక్షలు నిరంతరం చేయించుకోవడం ద్వారా కంటి చూపును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే, మన కంటి చూపు సరిగ్గా ఉంటేనే దైనందిన కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించగలము అని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శిబిరంలో సుమారు 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్, డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐలు సుధాకర్, నరసింహరావు, కృష్ణారావు, లాల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'చైతన్యం'లో భాగంగా పాన్ షాపులలో తనిఖీలు



**చర్చ, మణుగూరు :** జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రారంభించిన 'చైతన్యం' కార్యక్రమంలో భాగంగా పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో పాన్‌షాపుల్లో పోలీసులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాన్ని నిరోధించడం కోసమే ఈ తనిఖీలు చేపట్టినట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. పాన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉంచబడిన డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల కోసం విస్తృతంగా తనిఖీ చేసి పరిశీలించినట్లు చెప్పారు. పౌరుల భద్రత, యువత భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు సీఐ తెలిపారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**చర్చ, మణుగూరు:** ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నా, అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదు. శుక్రవారం మణుగూరు మండలం అనంతారం ప్రాంతంలో ఇసుక అక్రమ తోలకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 2 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

# పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన జీవితం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన సమాజ స్థాపన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని కుంటి నాగులగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు నిరుద్యోగం, చదువుకోవాల్సిన వయసులో పనికి వెళ్లడం లాంటి ప్రధానమైన కారణాలు పేదరికంను సూచిస్తాయని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడం, దారిద్రరేఖకు దిగువన ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పేదరికం తగ్గించవచ్చు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామాలలో బాల్య వివాహాలను నిషేధించాలని కోరారు. పేదరికంను తగ్గించడం కోసం మహిళలు డ్వాక్రా గ్రూపులో చేరడం, స్వయం సహాయక ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తోట మల్లేశ్వర రావు, పాల్వంచ టౌన్ ఎస్ఐ జీవన్ రాజ్, పారా లీగల్ వాలంటీర్స్ బాడీషా బిక్షమయ్య, ఎం. జానకిరామ్, కె.వీరభద్రం,ఆర్. పి నాగమణి, గ్రామ పెద్దలు దశరాజు, రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై ఆంక్షలు సరికాదు





**చర్చ, వైరా:** ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే పత్రికలపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని పలువురు అభిప్రా యపడ్డారు. శుక్రవారం వైరాలో సాక్షి దినపత్రిక ఎడిటర్‌పై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ జర్నలిస్టులు, పలు రాజకీయ పార్టీలు నాయకులు స్థానిక పాత బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కు జర్నలిస్టులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రికలపై దాడులు చేయడం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమని అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని. పత్రిక స్వేచ్ఛ మనగడును కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పరుపల్లి కృష్ణారావు, సూతకాని ప్రేమ్ చంద్, రాజకీయ పార్టీ నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, యామాల గోపాలరావు, శీలం వెంకట నర్సిరెడ్డి, దాసరి దానియేలు, శిరీష, ముల్లపాటి సీతారాములు, దార్నా శేఖర్, గుజ్జర్లపూడి దేవరాజ్, మల్లు రామకృష్ణ చలపతి, కొంగర సుధాకర్, అమరనేని కృష్ణ, తోట నాగేశ్వరావు, జర్నలిస్టులు పులి కృష్ణార్జునరావ్ , ఏపూరి రాజారావు, సుతకాని శ్రీకాంత్, ఎక్కిరాల శ్రీనివాసరావు, గద్వాల్ రవీందర్, ఆది శ్రీకాంత్, చింతల వసంతరావు, ప్రశాంత్, రఫీ, భూక్య శ్రీనివాసరావు, శేషగిరి, మనోహర్, రిజ్వాన్, చంద్రశేఖర్, గోవింద చారి, పమ్మి రాజు చారి తదితరులు పాల్గొన్నారు.


# ఫారెస్ట్ ఆఫీసర్లపై వేట కొడవళ్లతో దాడి



**చర్చ, మణుగూరు:** కరకగూడెం మండలంలో పోడు భూములలో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. శుక్రవారం అశ్వాపురంపాడు అటవీ ప్రాంతంలో వలస గిరిజనులు వేట కొడవళ్లతో సెక్షన్ ఆఫీసర్ గోవిందు, బీట్ ఆఫీసర్ కోటిపై దాడి చేశారు. ఎంతో కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో అటవీశాఖ అధికారులు ధ్వంసం చేయడానికి రావడంతో అధికారులకు, పోడు రైతులకు మధ్య ఘర్షణ మొదలైంది. దీంతో కోపోద్రిక్తుడైన గిరిజనులు అధికారులపై దాడి చేయగా, వారికి స్వల్ప గాయాలయ్యాయి. దాడికి పాల్పడిన భీమరాజు, అతని భార్య గంగమ్మ, కుమారుడు అజయ్‌లపై ఫారెస్టు అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్లకు పీఎఫ్ మోసాన్ని అరికట్టాలి : సిఐటియు

**జీతానికి అనుగుణంగా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలంటూ ధర్నా**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్లకు పిఎఫ్‌లో జరుగుతున్న మోసాన్ని అరికట్టి, జీతానికి అనుగుణంగా పిఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలనీ సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె. రమేష్ డిమా ండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట కాంట్రాక్ట్ వర్కర్లు ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వర్కర్ల అసలు జీతానికి అనుగుణంగా పిఎఫ్ కట్ చేయకుండా, తక్కువ జీతానికి పిఎఫ్ కట్ చేస్తూ కాంట్రాక్టర్ మోసం చేస్తున్నాడు. అధికా రులు మాత్రం చూడచూడా చూస్తున్నారు" అని ఆరోపించారు.

**శానిటేషన్ మెటీరియల్ పేరుతో కోతలు అన్యాయం**

వర్కర్ల జీతం నుండే శానిటేషన్ మెటీరియల్ కోసం కోతలు వేయడం సరికాదని, కాంట్రాక్టర్ స్వయంగా హాస్పిటల్‌కి మెటీరియల్ సప్లై చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
అలాగే, సంవత్సరానికి నాలుగు జతల యూనిఫారాలు, బూట్లు, సేఫ్టీ మెటీరియల్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి**

సుప్రీం కోర్టు, ప్రభుత్వ జీవో ప్రకారం కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంట్రాక్టర్ టెండర్ ముగిసిన ందున, భవిష్యత్తులో టెండర్ వేసే కాంట్రాక్టర్లు కనీస వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చినవారికే అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. కనీస వేతనం ఇవ్వకుండా వర్కర్లతో పని చేయించే కాంట్రాక్టర్లకు వ్యతిరేకంగా సిఐటియు తీవ్రంగా ఆందోళన చేస్తుంది,అని రమేష్ హెచ్చరించారు.

**అధికారులకు వినతిపత్రం**

తరువాత, వర్కర్ల సమస్యలపై ఒక వినతి పత్రాన్ని హాస్పిటల్ సూపరిండెంట్ రాధామో హన్‌కి అందించారు. ఈ సందర్భంగా సూపరి ంటెండెంట్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ వర్కర్లకు పిఎ ఫ్ సౌకర్యం జీవో ప్రకారం ఇస్తున్నాడా లేదా అనేది పరిశీలించి తగిన చర్యలు తీసుకుం టాం,అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులుభూక్యా రమేష్, లిక్కి బాలరాజు, సక్రం విజయ్, గంగ బం డారు లక్ష్మి, ధర్మపురి లక్ష్మి, అనిల్, మల్లికాంబ, జయమ్మ, సంధ్య, వెంకటేశ్వర్లు, సరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**చర్చ :- కరీంనగర్ :** బెజ్జంకి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది. మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బెజ్జంకి మండలానికి ఇప్పటి వరకు 20 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. 20వ విడుతలో 39 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) నుంచి 10,60,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందిస్తున్నామన్నారు. 20వ విడుత చెక్కులను కలుపుకొని ఈ మండలానికి ఇప్పటి వరకు 754 మందికి 2,02,85,400 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. వైద్యపరమైన విషయంలో పేదలకు ఆదుకోవాలనే ఉద్దేశంతోనే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్, బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, సంతోష్, సాదిక్,రాసూరి మల్లికార్జున్, మచ్చ కుమార్, శరత్, రమేశ్,కట్ట కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.
గన్నేరువరం మండలంలో.గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది. గన్నేరువరం మండలానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద 32 మందికి 8,82,500 రూపాయలు మంజూరు కాగా, వీటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ చెక్కులను గన్నేరవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జక్కని నరేందర్‌లు సంయుక్తంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల అమలులో అడ్డంకులు సృష్టిస్తున్న కేంద్రం

- 42 శాతం రిజర్వేషన్ల అమలుతోనే బిసిలకు సముచిత న్యాయం
- నేడు జరిగే బంద్‌తో కేంద్రం దిగిరావాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో సాబీర్‌పాషా



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** రాజకీయ పరమైన వక్రబుద్ధితోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లు అమలులో అడ్డంకులు సృష్టిస్తోందని, దీన్ని తెలంగాణ సమాజం తిప్పికొట్టి కేంద్రానికి బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. రాష్ట్ర బిసి జేఏసీ పిలుపుమేరకు నేడు జరగనున్న బంద్ జయప్రదం చేయాలని కోరారు. బంద్ విజయవంతంకోసం చేపట్టాల్సిన కర్తవ్యాలపై రాజకీయ పక్షాలు, బిసి, సామాజిక, జర్నలిస్టు, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందని, దీనిపై రాష్ట్ర సభల్లో ఆమోదం చేసి పంపితే బిల్లుకు ఆమోదం లభించకుండా కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ చట్టసభలు, రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతుంటే కేంద్రానికి వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిసి వర్గాల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ వారికి సామజిక, ఆర్థిక, రాజకీయ ప్రతినిధ్యంలో తీరని అన్యాయం జరుగుతోందని, అక్కడి ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను కేంద్రం గుర్తించకుండా బిసి వర్గాల హక్కులను కాలరాసేవిధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం స్పందించి బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాల ద్వారా కేంద్రానికి కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. నేటి బంద్, నిరసన ఉద్యమాల ద్వారా కేంద్రానికి తెలంగాణ ప్రజల ఐక్యతను, పోరాట సత్తాను చవిచూపించాలని పిలుపునిచ్చారు. దీటి లక్ష్మిపతి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్ష పార్టీలు, బిసి, మైనార్టీ, సామజిక, జర్నలిస్టు సంఘాల నాయకులు కంచర్ల జమలయ్య, గొల్లపల్లి దయానంద్, రజాక్, అనుదీప్, కాసుల వెంకట్, వంగ వెంకట్, మద్దెల శివకుమార్, జక్కుల రాములు, యూసుఫ్, అబిద్, కురుమెళ్ళ శంకర్, భూపతి శ్రీను, కోడి లింగయ్య, డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడండి



**చర్చ, సత్తుపల్లి:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన గత ఏడాదిన్నరగా సాక్షి మీడియాపై పలు అక్రమ కేసులను బనాయిస్తూ మీడియా పత్రిక స్వేచ్ఛను కాలరాస్తున్నదని జర్నలిస్ట్, రాజకీయ పార్టీలు, కుల సంఘాల నాయకులు అన్నారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలవురు నాయకులు మాట్లాడుతూ ఏపీలో ఏపీ సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులు ఆపై విచారణ పేరుతో నిర్బంధకాండకు పాల్పడటం గర్హణీయమన్నారు. పత్రిక స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట కిరణ్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదిరాజు సుధాకర్, ఎండి షైబుద్దీన్, బాలకృష్ణ, రామిశెట్టి లక్ష్మణ్ రావు, భీమిశెట్టి రాము, ఎస్ కే ఖాదర్ బాబా, సీనియర్ జర్నలిస్ట్ తడికమళ్ళ దేవదానం, బి.వి. రామారావు, బి.వి. కోటేశ్వరరావు, కె. సుధాకర్ రావు, విలేకరులు జె శ్రీనివాసరావు, రాజేష్ రెడ్డి, అరుణ్, జె శ్రీనివాసరావు, కోట అశోక్ రాజా, కె.సాంబశివరావు, చిరంజీవి, కాకర్ల జగన్, మీరా, గురవయ్య, తడకమళ్ళ అప్పారావు, బేతి ఆనంద్, బేతి సునీత, బీసీ సంఘం జిల్లా నాయకులు నారాయణవరపు శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, సిపిఎం నాయకులు పాండురంగారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అమర్లపూడి శరత్, సత్తుపల్లి లయిన్స్ క్లబ్, సభ్యులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, రవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మసీదు కమిటీ అధ్యక్షులు ఎండి కమల్ పాషా, ఎమ్మార్పీఎస్ నాయకులు ముత్తారావు, మాల మహానాడు నాయకులు మల్లికార్జున్, పలు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

# సింగరేణిలో లాభాల బోనస్ అంటే త్యాగాల బోనస్

- రక్త తర్పణతో 40 రోజులు నిరవధిక సమ్మెతో సాధన




**చర్చ, మణుగూరు:** ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి పార్లమెంటు సభ్యులు, ఏఐటీయూసీ అధ్యక్షులు కామ్రేడ్ బీటీ విఠల్ రావు, ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమరయ్య ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా సమ్మె నిర్వహించి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించిన నాటి ఖమ్మం జిల్లా తొలి పార్లమెంటు సభ్యులు విఠల్ రావు ఆయన ఢిల్లీలో పోరాట నిర్వహిస్తుంటే సింగరేణిలో కొమరయ్య ఆధ్వర్యంలో 40 రోజులు సమ్మె నిర్వహించి సాధించిన లాభాల బోనసే నేడు సింగరేణి కార్మికులు పొందుతున్న పి ఎల్ ఆర్ బోనస్. రష్యాకు వెళ్లి కార్మిక చట్టాలు లాభాల్లో వాటాలను తెలుసుకొని వచ్చి సింగరేణిలో కూడా లాభాల బోనస్ కోసం పోరాటం నిర్వహించిన విటల్ రావు కొమరయ్య వంగ రాజేశ్వరరావు బోనస్ రావాల్సిందిగా డ్రాఫ్టింగ్ నిర్వహించిన చింతల ఎల్లయ్య ఇమామ్ అన్ని విధాలుగా లీగల్ అథర్టీగా లాయర్ ఆళ్ల గురు ప్రసాదరావు వ్యవహరించారు. పార్లమెంటులో లాభాల బోనస్ చట్ట బద్ధమైన రోజే విటల్ రావుకు గురు ప్రసాదరావుకు చింతల ఎల్లయ్యకు ఆడపిల్లలు పుట్టారు. పోరుబాటున అరుణ అరుణ ఎరుపులో బోనస్ జ్ఞాపకార్థంగా ఆ ముగ్గురి ఆడపిల్లలకు అరుణ అని నామకరణంచేశారు. లాభాల బోనస్ విషయములోసింగరేణి అంతా సమ్మెతో అగ్నిజ్వాలగా మారిన తరణములో సింగరేణి కార్మికులు !! సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వెన్నంటు ఉండి లాభాల బోనస్ హక్కు సాధించే వరకు బావులు లేవు బదులు లేవు బజార్ అంతా బందుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం విద్యుత్ శక్తి లేక అంధకారంలో సాగడంతో నాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ముందుకొచ్చి గని పోరాటాలకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటుకు సిఫారసు చేస్తూ నాటి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులందరూ కామ్రేడ్ విట్టల్ రావు వెంట ఉండి చట్టసభల్లో లాభాల బోనును అంగీకరిస్తూ గెజిట్ రిలీజ్ చేశారు. భవిష్య ఇది 1970 లో జరిగిన బొగ్గు గని కార్మికుల వీరోచిత పోరాటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ యూనియన్ సాధించిన అపూర్వ లాభాల కానుక.

# ఆధునిక పద్ధతిలో ఆయిల్‌పామ్ విత్తనాలు నాటే కార్యక్రమం

- రైతులకు స్థిరమైన ఆదాయం కోసం మంత్రి తుమ్మల కీలక సూచనలు






**చర్చ, అశ్వారావుపేట:** తెలంగాణ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం నారావారిగూడెం గ్రామంలో ఆధునిక పద్ధతిలో ఆయిల్ పామ్ విత్తన నాటింపు, రైతులతో ముఖాముఖి కార్యక్రమం శుక్రవారం రజిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగామయితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటను వాతావరణానికి అనుగుణంగా, ధృవీకరించబడిన హైబ్రిడ్ విత్తనాల ద్వారా, సమయానికి తగిన సాంకేతిక పద్ధతులు, మందుల వినియోగం పాటిస్తూ సాగించడం ద్వారా పంట నష్టాలను తగ్గించవచ్చని, రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించవచ్చని తెలిపారు. నాణ్యతలేని తల్లి మొక్కలను నర్సరీ నుంచి బయటకు తీసుకురావద్దు, విత్తన నాణ్యతను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, అలాగే, ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు, స్థానిక, ప్రైవేట్ పరిశ్రమల ద్వారా పంటను సమగ్ర మార్కెట్‌కు కనెక్ట్ చేసి, బై%-%ప్రొడక్ట్ వాడకం ద్వారా అదనపు ఆదాయాన్ని రైతులకు అందించడం ముఖ్యమని అన్నారు. గతంలో పంటలు నష్టపోవడం, మార్కెటింగ్ సమస్యలు ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురైనప్పటికీ, శాస్త్రీయ పద్ధతులు, నర్సరీ నియంత్రణలు, సాంకేతిక శిక్షణ ద్వారా సమస్యలను అధిగమించవచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా 10 నుంచి 20 లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ పంట విస్తరించవచ్చని, ప్రైవేట్, ప్రభుత్వ ఫ్యాక్టరీల కలయిక ద్వారా మార్కెటింగ్, ప్రాసెసింగ్ సదుపాయాలను సమకూర్చి, రైతులకు స్థిరమైన ధరలు, ఆదాయం అందించగలమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆయిల్‌పామ్ ఉత్పత్తిలో అగ్రస్థానం సంపాదించాలని, రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగించిన పంట ద్వారా అధిక లాభాలను పొందగలిగేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఆయిల్‌పామ్ పంట సంరక్షణ, నర్సరీ నుండి సరైన విత్తన సరఫరా, సాంకేతిక శిక్షణ, మార్కెటింగ్ మరియు ప్రాసెసింగ్ వ్యవస్థలను సమకూర్చడం ద్వారా రైతుల స్థిరమైన మరియు లాభదాయకమైన వ్యవసాయ జీవితం సాధ్యమవుతుందని మంత్రి ప్రత్యేకంగా చెప్పారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ రైతుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే ఆయిల్ పామ్ సాగు కార్యక్రమం అని అన్నారు ఈ శుభవేళలో మనం నాటే ప్రతి విత్తనం కేవలం మొక్క కాదు అది రైతు గుండెల్లో ఉజ్వల భవిష్యత్తుకు బాట వేస్తున్న ఆశాకిరణం అని ఆశ భావం వ్యక్తం చేశారు. మన రైతులు నేడు నాటుతున్న విత్తనాలు రేపటి పామాయిల్ తోటలకు పునాది అన్నారు. ఈ విత్తనాలు పండ్లను మాత్రమే ఇవ్వవు, ఉపాధి, ఆదాయం, ఆత్మవిశ్వాసం కూడా అందిస్తాయి అన్నారు. మన జిల్లాలోనే వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రంగా ఉన్న ఆధునిక ఆయిల్ పామ్ నర్సరీ, రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరో కీలక అడుగు వేసిందన్నారు. ఈ ఆయిల్ ఫామ్ ద్వారా వచ్చే రోజుల్లో సుమారు 5,000 నుండి 10,000 మంది వరకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కేవలం సాధారణ రైతులు మాత్రమే కాకుండా, గిరిజన రైతులు కూడా ఇప్పుడు నర్సరీలు ఏర్పాటు చేసుకునే సామర్థ్యాన్ని పొందుతున్నారు. ఇది నిజంగా మన ప్రాంతం అభివృద్ధికి కొత్త అధ్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ చందా రాఘవరెడ్డి, ఆయిల్ ఫెడ్ ఎండి శంకరయ్య, నాచారం పిఎసిఎస్ అధ్యక్షుడు ఎర్ర రాఘవరావు, ఆయిల్ పెట్ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఆయిల్ పెడ్ జిఎం సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు, ఆయిల్ ఫెడ్ ఓఎస్‌డి అడపా కిరణ్ కుమార్, వ్యవసాయ కళాశాల డీన్ హేమంత్ మరియు రైతులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి' పై కక్షసాధింపు చర్యలు వెంటనే ఆపాలి

- ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ సంఘాల నేతలు
- అక్రమ కేసులను ఖండిస్తూ జర్నలిస్ట్ ల ర్యాలీ, నిరసన



**నల్లగొండ టూటౌన్:**ఏపీలో చంద్రబాబు ప్రభుత్వ అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న 'సాక్షి' మీడియాపై దాడులు, కక్షసాధింపు చర్యలు వెంటనే ఆపాలని జర్నలిస్ట్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో జర్నలిస్టులు ఏపీ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తూ నిరసన, ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం నిజాలను నిర్భయంగా రాసే సాక్షి మీడియాపై, జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిజాలు రాసే సాక్షి మీడియాను అణగదొక్కాలని చూస్తూ అక్రమ కేసులు పెడుతోందని సహించబోమన్నారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేకుంటే అన్ని జర్నలిస్ట్ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యెరెడ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం, మీడియా స్వేచ్ఛను హరించే విధంగా, నష్టని మీడియా పై అక్రమ కేసులు పెడుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం నకిలీ మద్యం కుంభకోణం నిజాలను వెలికితీయడంకూడా సాక్షి మీడియా పై కేసులు పెడితే జర్నలిస్ట్ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇంచార్జి చింతకింది గణేష్, సాక్షి టీవీ ప్రతినిధి పాశం అశోక్ రెడ్డి, నమస్తే తెలంగాణ బ్యూరో ఇంచార్జి మర్రి మహేందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు అశ్వాక్, మీసాల శ్రీనివాస్, మనం స్టాఫర్ సయ్యద్. జీ తెలుగు ప్రతినిధి సల్వాది జానయ్య, జర్నలిస్టు లింగయ్యగౌడ్, కృష్ణ, దశరథ, రాంప్రసాద్, బబీస్ గిరి, మధు, వినోద్, సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్, కెమెరామెన్ బత్తుల శ్రీనివాస్ గౌడ్, ఫోటో జర్నలిస్టు కంది శ్రీనివాస్‌ప్రసాద్, ఆకాశ్, వెంకన్న, పీడీవీ సిబ్బంది వెంకట్రెడ్డి, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు కవిత మద్దతు




**హైదరాబాద్, అక్టోబర్17:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో (అక్టోబర్ 18)వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు కవిత.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

# బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి



**హైదరాబాద్ :**బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. బంద్ పేరుతో అవాంఛనీయ ఘటనలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని పేర్కొన్నారు. బంద్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు.బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ జేఏసీ సంఘం ఈ నెల 18న బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. శనివారం చేపట్టబోయే బంద్ ఫర్ జస్టిస్‌కు ఆయా రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ ప్రజలను కోరింది.

# మామునూరు ఎయిర్‌పోర్టు విమానాశ్రయం కోసం రూ.90 కోట్ల నిధులు విడుదల




**వరంగల్, అక్టోబర్ 17:** తెలంగాణలో విమానయానరంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభు త్వం అనేక చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం హైదరాబాద్‌లో మాత్రమే విమానాశ్రయాలు ఉన్నాయి. ఈక్రమ ంలో రాష్ట్ర ప్రభుత్వం మిగతా జిల్లాల్లో కూడా ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే వరంగల్ జిల్లాలో ఉన్న మామునూరు విమానాశ్రయం పున:ప్రారంభానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) కూడా ఈ విమానాశ్రయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈక్రమంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఇప్పటికే ఉన్న 696 ఎకరాలతో పాటుగా ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి మరో 280.3 ఎకరాల భూమి అవసరమని ఏఏఐ గుర్తించింది. ఏఏఐ ఈ భూమిని.. రన్‌వే విస్తరణ, ఏటీసీ భవనం, టెర్మినల్ నిర్మాణానికి ఉపయోగించనుంది. ఈ భూసేకరణ కోసం ప్రభుత్వం గతంలో రూ.205 కోట్లు విడుదల చేసింది. ఇక తాజాగా జిల్లా కలెక్టర్ ప్రతిపాదన మేరకు మరో రూ.90 కోట్లు మంజూరు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో విమానాశ్రయ భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది.ఇప్పటికే మామునూరు విమానాశ్రయం పరిధిలో 696 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. దీనిలో విమానాశ్రయం అభివృద్ధికి.. మరీ ముఖ్యంగా ఏ-320 రకం విమానాలు.. సురక్షితంగా ల్యాండ్ కావడం, టేకాఫ్ అవ్వడానికి అవసరమైన కార్యక్రమాల కోసం వినియోగించను న్నారు. దీంతో పాటుగా మరో 280.3 ఎకరాల భూమి కూడా అవసరమని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) గుర్తించింది. ఈభూమి సేకరణ కోసం ఏఏఐ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.భూసేకరణ అంశంతో పాటుగా.. ఏఏఐ మరికొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. దీనిలో భాగంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ని అభివృద్ధి చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. విమానా శ్రయం అభివృద్ధితో పాటుగా ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాల నిర్వహ ణకు సంబంధించిన ఖర్చులను తామే భరిస్తామని ఏఏఐ ప్రభు త్వానికి హామీ ఇచ్చింది. అలానే రాష్ట్ర ప్రభుత్వం అప్పగించే భూమిలో చేపట్టబో యే పనుల గురించి కూడా సమగ్ర నివేదిక అందజేసింది. ఏటీసీ అంటే విమానాల రాకపోకలను నియంత్రించే కేంద్రం.ఈ అభివృద్ధి పనులన్నీ పూర్తయితే, వరంగల్ ప్రాంతానికి మెరుగైన విమానయాన సేవలు అందుబాటులోకి వస్తాయి అంటున్నారు. ఇక విమానాశ్రయ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఎకరాకు రూ.1.20 కోట్లు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈభూసేకరణ కోసమే ప్రభుత్వం తాజాగా రూ.90 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూసేకరణ కోసం వినియోగించనున్నారు

# చివరి రోజు మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోండి ప్లీజ్




**హైదరాబాద్ :** రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. దరఖాస్తుల స్వీకరణకు శనివారమే చివరి రోజు. నిన్నటి వరకు కేవలం 25 వేల మద్యం దరఖాస్తులే వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.


బుధవారం వరకు 9,600 దరఖాస్తులు రాగా గురువారం ఒక్క రోజే 10 వేల దరఖాస్తులు వచ్చాయి.చివరి రోజు కావడంతో.. అనుకున్న స్థాయిలో దరఖాస్తులు రావేమో అని అధికారులు దిగులు చెందుతున్నట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ పడిపోవడం, బిజినెస్ తగ్గిపోవడం లాంటి కారణాలు ఉన్నా కూడా వ్యాపారులు సిండికేట్‌లాగా ఏర్పడి పోటీ లేకుండా దరఖాస్తులు వేస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. గతేడాది మద్యం దుకాణాల కోసం 1.31 లక్షల దరఖాస్తులు రాగా ఈసారి దారుణంగా డిమాండ్ పడిపోయింది. ఈసారి లక్ష లోపే మద్యం దరఖాస్తులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.దరఖాస్తులు చేయండి ప్లీజ్.మద్యం దరఖాస్తుల కోసం అధికారులు పడరాని పాట్లు పడుతున్నారు. మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోండి అని గతంలో దరఖాస్తు చేసుకున్న వారి ఫోన్లకు ఎక్సైజ్ శాఖ అధికారులు %బామీ%లు పెట్టి వేడుకుంటున్నారు. గతంతో పోలిస్తే దరఖాస్తులు ఈ సారి తక్కువగా వస్తుండంతో.. మద్యం టెండర్ల కోసం దరఖాస్తులు పెంచడానికి మెసేజీలు పెట్టి మరీ తిప్పలు పడుతున్నారు అధికారులు.

# బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు బండారు దత్తాత్రేయ లేఖ



**బీబీనగర్, అక్టోబర్ 17 :** బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ లేఖ రాశారు. ఈ నెల 13వ తేదీన దత్తాత్రేయ బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించి అధ్యా పకులు, విద్యార్థులు, రోగులతో మాట్లాడిన విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎయిమ్స్ అభివృ ద్ధికి పలు సూచనలను చేస్తూ లేక పంపారు. తెలంగాణ రాష్ట్రానికే ప్రధాన వైద్య సంస్థ అయిన బీబీనగర్ ఎయిమ్స్? ఎక్కువ మందికి సమర్థవంతంగా సేవలందించగ లదని వైద్యం, విద్య , ఆరోగ్య సంరక్షణలో అత్యున్నత సేవలు అందించగలదన్నారు. తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వం మధ్య సహకార సమాఖ్య స్ఫూర్తితో బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి అవుతుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా పది లక్షల మంది ఔట్ పేషెంట్లకు సేవలందిచనుందని, తెలంగాణలో ఆధునిక ఆరోగ్య సేవలకు కేంద్ర బిందువుగా అవతరిస్తుందన్నారు.సర్వీసు రోడ్డు ద్వారా బస్సులు ప్రయాణించేలా చూడాలినేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) లో అత్యున్నత ర్యాంక్ సాధించనుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో 2019 లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన బహుమతి బీబీనగర్ ఎయిమ్స్ అన్నారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి 163కు ఆనుకుని ఎయిమ్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం 200 ఎకరాలను కేటాయించిందని తెలిపారు. ఎంబీబీఎస్ తొలి బ్యాచ్ విద్యార్థులు ఇటీవలే గ్రాడ్యుయేట్‌లు అయ్యారన్నారు. ఎయి మ్స్ బీబీనగర్ చుట్టూ మౌలిక సదుపాయాలు కల్పించాలని, 163 జాతీయ రహదారిపై ప్రతి నిత్యం 250కి పైగా బస్సులు నడుస్తున్నాయని, వాటికి ఎయిమ్స్ ఆవరణలో స్టాప్ ఏర్పాటు చేసి సర్వీసు రోడ్డు ద్వారా ప్రయాణించేట్టు టీజీఎస్ఆర్టీసీని ఆదేశించాలన్నారు. ఘట్‌కేసర్ నుండి బీబీనగర్ ఎయిమ్స్??కు సిటీ బస్సు సేవలు విస్తరించాలన్నారు. ఎంఎంటీఎస్ పొడిగింపు, బస్ డిపో ఏర్పాటు, ఎలక్రిక్ వాహనాల వంటి సేవలు కల్పించాలన్నారు. జాతీయ రహదారులు 163ని, 191పి ని అనుసంధానం చేసేలా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో సమగ్ర వృద్ధి ఎయిమ్స్‌లో అధునాతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, శిక్షణ పొందిన అగ్నిమాపక సిబ్బందిని నియమించాలన్నారు. సిబ్బంది కుటుం బాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎయిమ్స్ సమీపంలో సెంట్రల్ లేదా ప్రైవేట్ స్కూల్ జోన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. యాదా ద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్ క్యాంపస్ చుట్టూ అవసరమైన పౌర, పరిపాలనా సౌకర్యాల సమన్వయ అభివృద్ధికి ఎయిమ్స్ అధికారులతో కలిసి పనిచేయాలన్నారు. రోడ్లు, భవనాలు, రెవెన్యూ, మున్సిపల్, విద్య, అగ్నిమాపక సేవల విభాగాలతో ఉమ్మడి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ విభాగాల అధికారులకు నిర్దిష్ట పాత్రలను కేటాయించాలన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రయోజనకరంగా ఉందని, ఎన్‌హెచ్ 163, ఎన్‌హెచ్ 191పి, బీబీనగర్ రైల్వే జంక్షన్ ద్వారా అద్భుతమైన రవాణా సదుపాయాలు కల్పించాలన్నారు. తెలంగాణలో వైద్య, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, ఎయిమ్స్?? అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ స్థలాన్ని ఎంచుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య స్థిరమైన భాగస్వామ్యంతో ఈ సంస్థ నిజంగా సమగ్ర వృద్ధి, ప్రజారోగ్య సేవలకు ఒక నమూనాగా ఉద్భవించగలదని లేఖ ద్వారా ఆయన ఆకాక్షించారు.

# రూ.15,600 కోట్లతో 78 యంగ్ ఇండియా గురుకులాలు




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థలో సమూల మార్పుల చేసేందుకు రెడీ అయ్యింది. ఇందుకోసం పలు కీలక సంస్క రణలు అమలు చేస్తోంది. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధమయిన ప్రభుత్వం. ఆ దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా తాజాగా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యా ప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 78 యంగ్ ఇండియా గురుకులా లు ఏర్పాటు చ్టేసేందుకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సర్కార్. రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాల్లో కలిపి మొత్తం 78 చోట్ల యంగ్ ఇండియా గురుకుల కాంప్లెక్సులు నిర్మించాలని నిర్ణయించుకుంది. దీనిలో భాగంగా ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్లు చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ ప్రతిపాదనలకు తాజాగా తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటు గురువారం నాటి కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.తెలంగాణ ప్రభుత్వ యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీని కోసం భారీ స్థాయిలో నిధులు ఖర్చు చేసేందుకు సిద్ధం అవుతోంది. దీనిలో భాగంగానే 78 యంగ్ ఇండియా గురుకులాల్లో ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్ల చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు కేటాయించనుంది. ఆర్థికశాఖ ఇప్పటికే యంగ్ ఇండియా గురకుల కాంప్లెక్స్ నిర్మాణాలకు అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఈ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించారు. గురువారం నాటి కేబినెట్ భేటీలో దీన్ని ఆమోదించారు.ఇదిలా ఉండగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి అనగా 2025-26 విద్యా సంవత్సరం నాటికి 100 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలనే నిర్ణయానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పోయిన సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 250 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించగా.. ఈ విద్యా సంవత్సరంలో మరో 210 విస్తరించారు.తీసుకున్న నిర్ణయానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటాం



**హనుమకొండ చౌరస్తా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేవరకు కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొని శక్తిగా నిలబడతామని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనచారి హెచ్చరించారు. శుక్రవారం హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈనెల 18న తలపెట్టిన బీసీ సంఘాల రాష్ట్ర బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు.బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాపార, ఉద్యోగ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాల ద్వారా బీసీ సమాజాన్ని అడ్డుకోవాలని చూస్తే మరో తెలంగాణ ఉద్యమంలా బీసీ పోరాటం ఉండబోతుందని హెచ్చరి ంచారు. బీసీల కులగణన, జనగణన చేయమని అడుగుతున్నాం. 60 శాతం ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అడుగు తున్నామన్నారు.స్వతంత్ర భారతావనిలో బీసీ సమాజం బాధ్యతలు మోసింది తప్పా అధికారంలో భాగస్వామ్యం తక్కువైంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అడ్డుకున్నదని ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌ను సైతం కలిసి మద్దతు కోరగా పార్టీ మద్దతు ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్థానిక సంస్థలలో భ్రూణహత్యలకు పాల్పడి రిజర్వేషన్ అడ్డుకుందని, శిశువును గర్భంలో ఉండగానే కాంగ్రెస్ కుట్రలు చేసిందన్నారు.బీసీలంతా ఐక్యంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. హేతువద్దమైన బీసీల డిమాండ్‌ను ఇతర వర్గాలు కూడా అర్థం చేసుకోవాలని కోరారు. బీసీల అభ్యున్నతి కోసం గత సీఎం కేసీఆర్ వెయ్యి గురుకులాలు ప్రారంభించారని గుర్తుచేశారు. కిందిస్థాయి నుంచి పైకి ఎదగాలంటే రిజర్వేషన్లు తప్పనిసరని అన్నారు.42 శాతం అమల్లోకి వస్తే బీసీలు ఎదుగుతారని కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ దృష్టిలో బీసీలంటే రోబోలని, దశాబ్దాలుగా బీసీలపై జరుగుతున్న అణిచివేతకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అందని ద్రాక్షగా మారిన బీసీల ఆవేదన రేవంత్‌రెడ్డికి కనిపించడంలేదు. బడ్జెట్‌లో వాటా అడగడం తప్పా. లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం బీసీలకు రెండు, మూడు కోట్లు బిచ్చమేస్తున్నారని మండి పడ్డారు.దమ్ము, ధైర్యం ఉంటే రాహుల్ గాంధీతో పార్లమెంటును స్తంభింపజేయాలి దమ్ము, ధైర్యం ఉంటే రాహుల్ గాంధీతో పార్లమెంటును స్తంభింపజేయాలని, ఓరుగల్లు వేదికగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దాస్యం వినయ్‌భాస్కర్ వెల్లడించారు. 42 రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, బీసీలపై రేవంత్‌రెడ్డి డ్రామాలు బంద్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణలో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి స్పీకర్‌గా బీసీ బిడ్డ మధుసూదనాచారిని, మండలి స్పీకర్‌గా స్వామిగౌడ్‌ను, ప్రభుత్వ చీఫ్ విప్‌గా తనను ఎంపిక చేసి, రాజకీయంగాబీసీనేతలకుసముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ రాజకీయ ప్రస్థానం ఇదే




**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు.ఇక జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్‌పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది.నవీన్ యాదవ్ రాజకీయ ప్రస్థానం:హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు.2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్ బై పోల్ లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ఉన్నారు. ప్రస్తుతం

## బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యం




**విజయవాడ, అక్టోబర్ 17:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు (శుక్రవారం) కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. పార్లమెంట్లో బీసీ సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బడ్జెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

## రెండు బెల్ట్ షాపుల మధ్య గొడవ



**చిత్తూరు, అక్టోబర్ 17:** జిల్లాలోని గంగాధర నెల్లూరు మండలం ఎస్ఎస్ కొండ వద్ద రెండు బెల్ట్ షాపుల మధ్య గొడవ తారా స్థాయికి చేరింది. వైసీపీ వర్గానికి చెందిన బెల్ట్ షాపులో చాలా తక్కువ ధరకే మద్యం లభ్యం కావడంతో జనం ఎగబడ్డారు. బెల్ట్ షాపులో క్వాటర్ బాటల్ మద్యం 70 రూపాయలకే అమ్ముతున్నారు. దీంతో రోజుకు లక్షల్లో వ్యాపారం జరుగుతోంది. ఈ షాకే మందుబాబులు ఎక్కువగా రావడంతో మరో బెల్ట్ షాపుకు వ్యాపారం గణనీయంగా తగ్గింది. దీంతో ఆ బెల్ట్ షాపు యజమాని రెచ్చిపోయాడు. తక్కువ ధరకే మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపు యజమానిపై దాడికి దిగాడు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరింది. ఈ దాడి ఒకరు తీవ్రంగా గాయపడటంతో వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే విషయం పెద్ద మనుషుల పంచాయితీకి వెళ్లింది. వారు ఇద్దరి మధ్య రాజీ కుదర్చినప్పటికీ సమస్య సద్దుమణగని పరిస్థితి. ములకలచెరువు వద్ద బయటపడ్డ నకిలీ మద్యం ఘటనకు ముందే ఇది చోటు చేసుకున్నప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మొలకలచెరువు నకిలీ మద్యం దిగుమతి చేసుకుని తక్కువ ధరకు విక్రయించారానే అనుమానాలు వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఎస్ఎస్ కొండ వద్ద గతంలో ఒక్క వైన్ షాపు మాత్రమే ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక మండలంలో నాలుగు షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. లక్కీ డ్రాలో టీడీపీ సానుభూతిపరులకు ఒకటి, మిగతా వైసీపీ సానుభూతిపరులకు రావడంతో బెల్ట్ షాపులు వచ్చాయి. అయితే వ్యాపారంలో పార్టీలు లేవని సిండికేట్‌గా ఏర్పడి షాపులు నడిపించుకుంటున్నారు బెల్ట్ షాపు యజమానులు. అయితే ఎస్ఎస్ కొండ వద్ద ఇరు వర్గాలకు చెందినవారు చెరొక బెల్ట్ షాపును ఏర్పాటు చేసుకున్నారు. క్రమేపీ వైసీపీకి చెందిన బెల్ట్ షాప్‌లో రోజులో లక్షపైనే వ్యాపారం నడుస్తుండేది. దీంతో పోటీగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ యజమాని తనకు వ్యాపారం తక్కువ నడుస్తోందంటూ గొడవకు దిగాడు. తీరా ఆ షాపులో తక్కువ ధరతో క్వాటర్ మందు ఇస్తున్నారన్న సమాచారం తెలియడంతో మద్యం ప్రియులు ఆ షాప్‌కు క్యూ కట్టినట్లు బయటపడింది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా తక్కువ ధరకే ములకలచెరువు నకిలీ మద్యాన్ని అనుమతులు లేని బెల్టు షాపులో అమ్ముతున్నారా అన్నది తెలియాల్సి ఉంది.

## లడ్డూ ధరలపై వదంతులకు ఫుల్ స్టాప్



**తిరుమల, అక్టోబర్ 17:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎక్కడెక్కడి నుంచో భక్తులకు కొండకు తరలివస్తుంటారు. తిరుమల శ్రీవారు ఎంత ఫేమస్సో... శ్రీవారి లడ్డూ కూడా అంతే ఫేమస్ అని చెప్పుకోవాలి. శ్రీనివాసుడిని దర్శనం చేసుకున్న తర్వాత శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఎంతో పవిత్రంగా భావించి తీసుకుంటారు భక్తులు. అయితే గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా శ్రీవారి ధరల పెంపు ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ. ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు టీటీడీ ఛైర్మన్. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డు ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీ లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## టీటీడీ పరకామణి చోరీ కేసుపై హైకోర్టు సీరియస్



**అమరావతి :** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో పరకామణి చోరీ కేసు అంశంపై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది. ఈనెల 27 న టీటీడీ ఈవో కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన టీటీడీ పరకామణి చోరీ కేసుపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు సీజ్ చేసిన ఫైళ్లు, ప్రాథమిక నివేదికను హైకోర్టుకు సమర్పించారు. అయితే ఘటనపై ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదని టీటీడీ ఈవోపై హైకోర్టు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేసింది. ఈనెల 27న టీటీడీ ఈవో కోర్టు ముందు హాజరుకావాలని , లేనిపక్షంలో రూ. 20 వేలు జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై కౌంటర్ దాఖలు చేసేందుకు టీటీడీ అధికారులు సమయం కోరగా ఈనెల 27కు విచారణ వాయిదా వేసింది. రవికుమార్ అనే ఉద్యోగి పెద్ద ఎత్తున పరకామణిని కొల్లగొట్టారని 2023లో ఫిర్యాదులు వెళ్లాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపకుండానే అప్పటి టీటీడీ అధికారులు లోకాయుక్తతో రాజీ చేయించారు. ప్రస్తుతం తాజాగా పరకామణిలో చోరీ వ్యవహారంపై శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్ వేయడంతో ఏపీ హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో తిరుమల పరకామణిలో దస్త్రాలను సీఐడీ అధికారులు సీజ్ చేశారు.

## రాజకీయ వ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేస్తాం




**అమరావతి, అక్టోబరు17 :** రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఇందులో భాగంగా 'సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసం



**అమరావతి, అక్టోబరు17 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసం అయిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు ప్రాణం పోశారని ఉద్ఘాటించారు. (గురువారం) తిరువూరులో మీడియాతో మాట్లాడారు ఎమ్మెల్యే కొలికపూడి. పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం దీపావళి శుభవార్త చెప్పిందని పేర్కొన్నారు. నిర్వాసితుల కోసం కూటమి ప్రభుత్వం తాజాగా రూ.1,100 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఇదే ఏడాదిలో జనవరిలోమరో రూ.1000 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. 16 నెలల్లోనే నిర్వాసితులకు రూ.2,100 కోట్లు తమ ప్రభుత్వంలో విడుదల చేశామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీలోని సాగునీటి ప్రాజెక్టులను విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మొత్తం పోలవరం ప్రాజెక్టుని వరదల్లో ముంచేశారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు గత వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. డయాఫ్రం వాల్ జగన్ అసమర్థత కారణంగానే దెబ్బతిందని ఐఐటీ హైదరాబాద్ నిపుణులు వెల్లడించారని గుర్తుచేశారు. పోలవరం పూర్తికాకుండానే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు ఇస్తున్నట్టు జగన్ రెడ్డి డ్రామా ఆడారని ఎద్దేవా చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికాకుండానే జాతికి అంకితం చేసి జగన్ నవ్వులపాలయ్యారని సెటైర్లు గుప్పించారు. అక్రమ ఇసుక దందా కోసం అన్నమయ్య ప్రాజెక్టును వరదల్లో ముంచేసి... 42 మంది ప్రాణాలు తీశారని ఫైర్ అయ్యారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసేలా తమ ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు ఇప్పటివరకు 86 శాతం పూర్తయ్యాయని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని నొక్కిచెప్పారు. ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## సామాన్యులకు ఉపయోగపడేలా పోస్టల్, బీఎస్ఎన్ఎల్ సంస్థల పురోగతి



ఢిల్లీ అక్టోబరు17: భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. (శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు పెమ్మసాని చంద్రశేఖర్. ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు పెమ్మసాని చంద్రశేఖర్. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని ఉద్ఘాటించారు పెమ్మసాని చంద్ర శేఖర్. బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపర చడా నికి దాదాపుగా 20 వేల కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగ దారుల భద్రత కోసం సంచార్ సాతి యాప్ సేవ లను అందిస్తున్నామని తెలిపారు. టెలికాం వినియోగదారులను ఫైనాన్షియల్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీలను పీపీపీతో చేస్తే తప్పేంటి



**విజయవాడ, అక్టోబర్ 17:** పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు చదువకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ప్రజలను తక్కువ అంచనా చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారని.. అయినా ఇంకా పాత పద్ధతిలోనే జగన్ వెళుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ స్కీం తెచ్చింది జగనే అని.. ఇప్పుడు ఆయనే విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికార ప్రతినిధులపై గురుతర బాధ్యతలు ఉన్నాయన్నారు. ఏ అంశం మాట్లాడినా ఆ విషయంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆగ్రహం, ఆనందం, ఆవేదన అయినా మీడియా సమావేశాల్లో, సభల్లో ముఖంలో కూడా కనిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

## ట్రోలింగ్‌కు జాతిపిత నారా లోకేశ్ నేను సెటైర్లు వేస్తే తట్టుకోలేవు



**వైజాగ్:** వైజాగ్‌లో ఏర్పాటు చేస్తున్న గూగుల్ డేటా సెంటర్‌తో రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని కూటమి ప్రభుత్వం ప్రకటనపై ఏపీ మాజీ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. వాస్తవానికి విరుద్ధంగా ఉన్న ఈ ప్రచారంపై వైసీపీ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా.. మంత్రి నారా లోకేశ్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆయన నన్ను గుడ్డు అని అంటే.. నేను పప్పు అని అంటానని.. ఇలా వ్యక్తిగత విమర్శల వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనమేమీ ఉండదని హితవు పలికారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఒప్పందం కారణంగా భారీగా ఉద్యోగాలు వస్తాయని ప్రచారం జరుగుతుందని నారా లోకేశ్ తెలిపారు. దీనిపై ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మీడియా ముందుకొచ్చి క్లారిటీ ఇస్తారేమో అని భావించానని అన్నారు. కానీ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ డేటా సెంటర్‌ను వైసీపీ వ్యతిరేకిస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్‌ను స్వాగతిస్తున్నామని ఆనాడే వైసీపీ తెలిపిందని గుర్తుచేశారు. కేవలం గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఎంతమందికి ఉద్యోగాలు వస్తాయి? రాష్ట్రానికి ఎంత ఆదాయం వస్తుందని మాత్రమే అడిగామని.. అందులో తప్పేముందని నిలదీశారు. వైజాగ్‌లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని టీడీపీ నేతలు అంటున్నారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. కానీ ఆ కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా 1.88 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. మరి మన ఒక్క రాష్ట్రంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఎలా వస్తాయని అనుమానం వ్యక్తం చేశారు. అయినా ఉద్యోగాల గురించి చెప్పాల్సింది లోకేశ్, టీడీపీ నేతలు కాదని అన్నారు. ఈ విషయంపై గూగుల్‌నే స్పష్టత ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలపై గూగుల్‌తోనే చెప్పించాలని గుడివాడ అమర్‌నాథ్ సూచించారు. కనీసం ఆ సంస్థతో అధికారికంగా ప్రెస్‌నోట్ అయినా రిలీజ్ చేయించాలన్నారు. నిజంగా రెండు లక్షల ఉద్యోగాలు రావడం నిజమని తేలితే.. మేమే సన్మానం చేస్తామన్నారు. అసలు గూగుల్‌తో సమాధానం చెప్పించడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నన్ను గుడ్డు అంటే.. నేను పప్పు అంటానని ఎద్దేవా చేశారు. నన్ను గుడ్డు అన్నా.. నేను లోకేశ్‌ను పప్పు అన్నా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని.. ముందు ప్రజలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని సూచించారు. మాయమాటలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేయవద్దన్నారు. విశాఖ నగరానికి ఏడాదికి ఐదు టీఎంసీల నీళ్లు అవసరమని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌కు 3 టీఎంసీల నీళ్లు అవసరమని.. ఎలా సర్దుబాటు చేస్తారని ప్రశ్నించారు. డేటా సెంటర్ వల్ల ఒకటి నుంచి రెండు సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారని.. దాని మీద ఏమైనా స్టడీ చేశారా అని నిలదీశారు. ఒక రోజు మొత్తానికి విశాఖ నగరానికి ఎంత కరెంట్ అవసరం, గూగుల్ డేటా సెంటర్‌కు ఒక గంటకు ఎంత కరెంట్ అవసరమవుతుందనేది తెలుసుకున్నారా అని అడిగారు. నువ్వు మంత్రిగా ఎన్ని పరిశ్రమలు తెచ్చావని.. నేను మంత్రిగా ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చామో కూర్చుని రాసుకుందామా అని నారా లోకేశ్‌ను గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. అమరావతి రోడ్లు తప్ప మంత్రిగా రాష్ట్రానికి నువ్వు ఏం చేశావని ఎద్దేవా చేశారు. నేను వెటకారంగా మాట్లాడటం మొదలు పెడితే లోకేశ్ భరించలేరని అన్నారు. వర్ధంతికి జయంతికి తేడా తెలియని వ్యక్తి కూడా మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఆయనలా నేను ఎవరి స్క్రిప్ట్ తీసుకొని చదవనని అన్నారు. ట్రోలింగ్‌కు జాతిపిత లోకేశ్ అని సెటైర్ వేశారు. ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.

# నితీష్‌తో అమిత్‌షా భేటీ మొదటి విడత నామినేషన్లకు చివరిరోజు

**పాట్నా:** కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్‌షా శుక్రవారంనాడు పాట్నాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు నామినేషన్ల గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో అమిత్‌షా, నితీష్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ ప్రజాస్వామ్య కూటమి బిహార్‌లో నితీష్ కుమార్ సారథ్యంలో ఎన్నికలు వెళ్తోందని అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారు. ఎన్నికల ప్రచారానికి కూడా ఆయనే సారథ్యం వహిస్తారని చెప్పారు. గతంలో జేపీ ఉద్యమంలోనూ, ఎమర్జెన్సీలోనూ పాల్గొన్న ప్రముఖ నేతల్లో కుమార్ ఒకరని ప్రశంసించారు. రాష్ట్రాల్లో కానీ, కేంద్రంలో కానీ పూర్తి మెజారిటీతో తాము ఎప్పుడు గెలిచినా సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతుంటామని, భాగస్వామ్య పార్టీలను ఎప్పుడూ గౌరవిస్తుంటామని చెప్పారు. ఈసారి కూడా అలాగే జరుగుతుందని తెలిపారు.



ఎన్డీయే సీట్ల షేరింగ్ ఫార్ములాఎన్డీయే సీట్ల పంపకాల ఫార్ములా ప్రకారం బీజేపీ, జేడీయూ చెరో 101 సీట్లలో పోటీ చేస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి జితన్ రామ్ మాంఝీ సారథ్యంలోని హిందూస్థాని అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చెరో ఆరు సీట్లలో పోటీ చేస్తున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) 29 సీట్లలో పోటీ చేస్తోంది. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి

# 8 లక్షలు తీసుకో డీఐజీని పట్టించిన వాట్సాప్ కాల్ రికార్డింగ్



**చండీఘడ్:** పంజాబ్‌లో డీఐజీ హర్‌చరణ్ సింగ్ బుల్లార్ ను సీబీఐ అధికారులు గురువారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బుల్లార్‌కు చెందిన అవినీతి ఆరోపణలపై ఆధారాలను రిలీజ్ చేశారు. లంచం తీసుకోవాలని మధ్యవర్తితో బుల్లార్ మాట్లాడిన వాట్సాప్ కాల్ రికార్డింగ్‌ను సాక్ష్యంగా చూపారు. మండి గోబింద్‌ఘర్‌కు చెందిన స్క్రాప్ డీలర్ నరేశ్ బట్ట ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీబీఐ అధికారులు రంగంలోకి దిగారు. 2023 నాటి క్రిమినల్ కేసును సెటిల్ చేసేందుకు 8 లక్షల అమౌంట్‌ను డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. మధ్యవర్తి కిర్షను కూడా అరెస్టు చేశారు. షిర్‌హింద్ పోలీసు స్టేషన్‌లో నమోదు అయిన ఫిర్యాదు కేసులో డీఐజీ బల్లార్ పేమెంట్ డిమాండ్ చేశారు.బుల్లార్‌పై నమోదు అయిన ఎఫ్ఐఆర్‌లో అనేక అంశాలు పొందుపరిచారు. డీఐజీ బుల్లార్ పదేపదే లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ప్రతి నెలా పేమెంట్స్ ఇవ్వాలని వేధించారు. సేవా పానీ పేరుతో ఆ వసూళ్లకు పాల్పడేవారు అని తెలుస్తోంది. ఒకవేళ నెలనెలా వసూళ్లు ఇవ్వకుంటే, బిజినెస్ సంబంధిత నేరాల్లో ఇరికిస్తామని హెచ్చరించేవాడు. నెలవారి వసూళ్లతో పాటు బుల్లార్ అదనంగా 28 లక్షలు డిమాండ్ చేసినట్లు స్క్రాప్ డీలర్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.మధ్యవర్తి కిర్షనుతో బుల్లార్ మాట్లాడిన ఫోన్ కాల్ అతని అరెస్టులో కీలకంగా మారింది. డీఐజీ, మధ్యవర్తి మధ్య జరిగిన సంభాషణ ఆధారంగా సీబీఐ చర్యలకు దిగింది. అక్టోబర్ 11వ తేదీన ఇద్దరి మధ్య వాట్సాప్ ద్వారా సంభాషణ జరిగింది. అయితే లంచం వసూల్ చేయాలని చెప్పి మధ్యవర్తి కిర్షనుకు ఆ ఫోన్ కాల్ ద్వారా డీఐజీ ఆదేశించినట్లు తేలింది. 8 ఫద్నే నే 8.. చాల్ జిన్నా దేనా నాల్ నాల్ ఫది చాల్, ఓన్ను ఖేద్ 8 కర్ దే పురా అని డీఐజీ ఆ కాల్‌లో చెప్పారు. 8 లక్షలు తీసుకో.. లేదా అతను ఎంత ఇస్తే అంత తీసుకో, కానీ చివరకు 8 లక్షలు ఇవ్వాల్సిందే అని చెప్పు అని డీఐజీ తన సంభాషణలో పేర్కొన్నారు. ఆ కాల్ ద్వారా డీఐజీ 8 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు రుజువైంది.బుల్లార్ ఇంటి నుంచి 5 కోట్ల నగదు, 1.5 కేజీల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాలుగు గంటల పాటు క్యాష్ కౌంటింగ్ మెషీన్‌తో నోట్ల కట్టలను లెక్కించారు. బుల్లార్ దగ్గర నుంచి బీఎండబ్ల్యూ, ఆడి కార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. 22 లగ్జరీ వాచీలు, 40 లీటర్ల విదేశీ మద్యం, పలు రకాల ఆయుధాలు, డబుల్ బారెల్ గన్, పిస్టోల్, రివాల్వర్, ఎయిర్‌గన్ ఉన్నాయి.

# హార్ ఎన్నికలు పర్దానషీన్ మహిళా ఓటర్ల కోసం ఈసీ ప్రత్యేక ఏర్పాట్లు

**బిహార్ :** బిహార్ ఎన్నికల కోసం అనేక ఏర్పాట్లు చేస్తున్న ఎన్నికల సంఘం తాజాగా మాజీ సీఈసీ టీఎన్ శేషన్ మార్గదర్శకాలను అమలు చేసేందుకు నిర్ణయించింది. పర్దానషీన్ (బురా? ధరించిన) మహిళా ఓటర్ల గుర్తింపు ధ్రువీకరణ కోసం టీఎన్ శేషన్ సారథ్యంలో ఈసీ 1994లో రూపొందించిన మార్గదర్శకాలను అమలు చేయనుంది ఇందుకు సంబంధించి బిహార్ ఎన్నికల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పర్దానషీన్ మహిళా ఓటర్ల గుర్తింపు ధ్రువీకరణ కోసం ప్రత్యేక క్యాబిన్స్ ఏర్పాటు చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌తో పాటు, జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేసింది. మహిళల గోపత్యకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రత్యేక క్యాబిన్‌లల్లో మహిళా సిబ్బందితో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించింది. బురా? ధరించిన మహిళలు ఎక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్లు, ప్రాంతాల పరిధిలో ఈ ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఆయా ప్రాంతాల్లో తగిన సంఖ్యలో మహిళా సిబ్బంది, కనీసం ఒక మహిళా పోలింగ్




అధికారి అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది.ఇతర పోలింగ్ స్టేషన్లలో కూడా కనీసం ఒక మహిళా అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఇందుకోసం మహిళా విలేజ్ లెవెల్ వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ప్రభుత్వ మహిళా టీచర్ల సేవలు వినియోగించుకోవాలని సూచించింది. ఇక తగినంత మంది మహిళ సిబ్బంది అందుబాటులో లేని ప్రాంతాల్లో రిటర్నింగ్ ఆఫీసర్లు ప్రత్యేకంగా మహిళా సహాయకులను నియమించుకునే అవకాశం కూడా కల్పించింది. సంప్రదాయక వర్గాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళల ఓటింగ్ శాతం పెంచేందుకు ఈసీ అప్పట్లో ఈ మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# గుజరాత్‌లో కొత్త మంత్రుల ప్రమాణం

**గుజరాత్:** గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణచేపట్టింది. 26 మంది సభ్యులతో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసింది. శుక్రవారం వారంతా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన ప్రమాణస్వీ కారోత్సవ కార్యక్రమంలో కొత్త మంత్రులతో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణ స్వీకారం చేయించారు.రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘవి ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త మంత్రివర్గంలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా కు కూడా చోటు దక్కింది. ఆమె కూడా ఇవాళ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహా పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. టీమిండియా క్రికెటర్ రవీంద్ర జడేజా తన కూతురుతో కలిసి హాజరయ్యారు.మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో మంత్రులంతా నిన్న మూకుమ్మడిగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వారి రాజీనామాలను ఆమోదించారు. అనంతరం సీఎం భూపేంద్ర పటేల్ నిన్న రాత్రి గవర్నర్‌ను కలిశారు. మంత్రుల రాజీనామాలను అధికారికంగా గవర్నర్‌కు సమర్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుల, ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని సమతుల్యం చేయడం, ప్రభుత్వంలో కొత్త శక్తిని నింపేందుకు బీజేపీ విస్తృత వ్యూహంలో భాగంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి.



# ఉప ముఖ్యమంత్రిగా హర్ష్ సంఘవీ

**అహ్మదాబాద్:** గుజరాత్ ఉప ముఖ్యమంత్రి గా బీజేపీ నేత హర్ష్ రమేష్‌భాయ్ సంఘవీ శుక్రవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. గుజరాత్ మంత్రివర్గం పునర్వస్థీకరణలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా 16 మంది రాష్ట్ర మంత్రులు గురువారం రాజీనామా చేశారు.కాగా, సంఘవితో పాటు బీజేపీ నేతలు స్వరూప్‌జీ ఠాకోర్, ప్రవీణ కుమార్ మాలి, రుషీకేశ్ పటేల్, దర్శన్ వాఘేలా, కున్వర్‌జీ బవలియా, రివబ జడేజా, అర్జున్ మోద్వాడియా, పర్సోత్తమ్ సోలంకి, జితేంద్ర వాఘాని, ప్రఫుల్ పాన్‌షేరియా, కునుభాయ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్న ఆచార్య దేవ్‌వ్రత్, ముఖ్యమంత్రి పటేల్ సమక్షంలో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. గుజరాత్ 6వ ఉప ముఖ్యమంత్రిగారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన ఆరో వ్యక్తి సంఘవి. కాంగ్రెస్ నేత చిమన్‌బాయ్ పటేల్ తొలి ఉప ముఖ్యమంత్రిగా 1972 నుంచి 73 వరకూ పనిచేశారు. పటేల్‌తో పాటు కాంగ్రెస్ మరో నేత కాంతిలాల్ ఘాయ్ ఇదే సమయంలో ఉప ముఖ్యమంత్రిగా అప్పటి ముఖ్యమంత్రి ఘన్‌శ్యామ్ ఓజా మంత్రివర్గంలో పనిచేశారు. మూడో ఉప ముఖ్యమంత్రిగా బీజేపీ నేత కేశూభాయ్ పటేల్ 1990 మార్చి నుంచి అక్టోబర్ నుంచి వరకూ అప్పటి సీఎం చిమన్‌భాయ్ పటేల్ ఆధ్వర్యంలో పనిచేశారు. పటేల్ సైతం రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా 1995 మార్చి నుంచి అక్టోబర్ వరకూ, తిరిగి 1998 మార్చి నుంచి 2001 వరకూ పనిచేశారు. 1994 ఫిబ్రవరి నుంచి 1995 మార్చి వరకూ కాంగ్రెస్ నేత నరహరి అమిన్ ఉపముఖ్యమంత్రిగా అప్పటి ముఖ్యమంత్రి ఛబిల్‌దాస్ మెహతా సారథ్యంలో పనిచేశారు. ఆ తర్వా నితిన్‌భాయ్ పటేల్ ఉప ముఖ్యమంత్రిగా విజయ్ రూపానీ ప్రభుత్వంలో 2016 ఆగస్టు నుంచి 2021 సెప్టెంబర్ వరకూ పనిచేశారు.సంఘవి ఎవరు? సంఘవి 2012లో మజూరా నియోజకవర్గం నుంచి పోటీ చేశా రు. 2017లోనూ ఆయన తన సీటును నిలబెట్టుకున్నారు. 202 2 అసెంబ్లీలో ఆయన మరోసారి ఆప్ అభ్యర్థి పీవీఎస్ శర్మపై 1.16 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అనం తరం హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.



# నో డౌట్ ఎన్ని అడ్డంకులు ఎదురైనా వచ్చేది మా ప్రభుత్వమే

**చెన్నై:** వచ్చే యేడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులు ఎన్ని ఆటంకాలు కలిగించినా అన్నాడీఎంకే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుగనున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం ఆయన ఓ ప్రకటన చేస్తూ పార్టీ శ్రేణులంతా అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టిసారించాలని, బూత్ కమిటీ ఇన్‌ఛార్జులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు1972 అక్టోబరు 17న ఎంజీఆర్ అన్నాడీఎంకే పార్టీని స్థాపించారని, అప్పట్లో రాష్ట్రంలోని డీఎంకే అవినీతి పాలన అంతమొందించి స్వల్పకాలంలోనే అధికారంలోకి వచ్చారని తెలిపారు. జయలలిత హాయంలోనూ పార్టీ బాగా అభివృద్ధి చెందిందని తెలిపారు. జయలలిత హయాంలో ప్రారంభించిన పథకాలకు డీఎంకే ప్రభుత్వం స్వస్తి పలికిందని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం అవినీతిలో కూరుకుపోయిన డీఎంకే కుటుంబపాలనను అంతమొందించేందుకు పార్టీ శ్రేణులంతా ఐకమత్యంగా పోరాడాలని ఈపీఎస్ పిలుపునిచ్చారు. ఏది ఏమైనప్పటికీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి ఘనవిజయం సాధించి అధికారంలోకి వస్తుందని, ప్రజలకు సుపరిపాలను అందించడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




# దళితుడి కుటుంబాన్ని నేరస్థుల్లా చూస్తున్నారు

**ఉత్తర్‌ప్రదేశ్:** రాయ్‌బరేలీలో మూక దాడిలో హత్యకు గురైన దళిత వ్యక్తి హరి ఓం వాల్మీకి కుటుంబాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కలిశారు. బాధితుడి కుటుంబాన్ని నేరస్థుల్లా చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని ఇంట్లోనే బంధించిందంటూ వ్యాఖ్యానించారు. బాధితుడి కుటుంబసభ్యులను గౌరవించాలని కోరారు.హరి ఓం వాల్మీకి కుటుంబసభ్యుల్లోకి ఒకరికి వైద్య చికిత్స అవసరం ఉన్నా, అధికారుల చర్యల కారణంగా దానిని పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. "ఆ కుటుంబం నేరం చేయలేదు. వారిపై నేరం జరిగింది. కానీ వారిని నేరస్థులుగా చూస్తున్నారు. వారిని ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదు. వారిని బెదిరిస్తున్నారు. వారు అడుగుతున్నదల్లా న్యాయం మాత్రమే. ఆ ఇంట్లో ఓ అమ్మాయికి ఆపరేషన్ చేయవలసి ఉంది, కానీ ప్రభుత్వం వారిని నిర్బంధించడం వల్ల అది జరగలేదు" అని రాహుల్ గాంధీ తెలిపారు.నేరస్థులపై చర్యలు తీసుకోవాలి!ఆ తర్వాత న్యాయం పాటించాలని, కానీ కుటుంబాన్ని గౌరవించాలని ఉత్తర్?ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను రాహుల్ గాంధీ కోరారు."దేశం లో దళితులపై దారుణాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి గారిని న్యాయం చేయాలని నేను కోరుతున్నాను. వారిని (కుటుంబాన్ని) గౌరవించాలి. నేరస్థులపై చర్యలు తీసుకోవాలి. వారిని రక్షించకూడదు" అని ఆయన అన్నారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నిరంతర మద్దతును అందించి, సాధ్యమైనంత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.న్యాయం కోసం పోరాడుతాం: రాహుల్ గాంధీ"నేను మృతుడి కుటుంబాన్ని కలుసుకుని వారి మాట విన్నాను. కాంగ్రెస్ పార్టీ, నేను ఆ కుటుంబానికి సాధ్యమైనంత సహాయం అందించడానికి మా వంతు ప్రయత్నం చేస్తాం. దేశంలో దళితులపై ఎక్కడ దారుణాలు జరిగినా, కాంగ్రెస్ అక్కడ ఉంటుంది. మేం సాధ్యమైనంత సహాయం అందిస్తాం. న్యాయం కోసం పోరాడుతాం" అని రాహుల్ గాంధీ తెలిపారు.ఏం జరిగిందంటేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దొంగగా అనుమానిస్తూ హరి ఓం వాల్మీకిపై ఇటీవల గ్రామస్థులు దాడికి పాల్పడ్డారు. ఆ ఘటనలో దళిత వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. జిల్లాలోని ఉంచహార్ అనే నగర పంచాయితీలో ఈ నెల 1 రాత్రి జరిగిన దాడికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దళిత వ్యక్తిని గ్రామస్థులు తీవ్రంగా కొడుతున్న దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి.ఘటన గురించి జిల్లా ఏఎస్పీ సంజీవ్ కుమార్ సిన్హా మీడియాతో మాట్లాడారు. అక్టోబర్ 2వ తేదీన ఉదయం ఉంచహార్‌లోని రైల్వే ట్రాక్‌కు సమీపంలో ముందుగా వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు చెప్పారు.విచారణలో ఇదే ప్రాంతంలో దొంగగా అనుమానించి కొంత మంది కొట్టిచంపినట్లు వెల్లడైందని చెప్పారు.



# 101 ఏళ్ల జపాన్ మాజీ ప్రధాని కన్నుమూత

**టోక్యో:** జపాన్ సోషలిస్టు పార్టీ నేత, మాజీ ప్రధాని తొమిచి మురయమ( కన్నుమూశారు. ఆయన వయసు 101 ఏళ్లు. ఓయిటా సిటీలో ఆయన తుదిశ్వాస విడిచారు. 1924 మార్చి 3వ తేదీన ఆయన ఓయిటా జిల్లాలో జన్మించారు. 1938లో ఆయన టోక్యోకు వలస వెళ్లారు. ఆ తర్వాత సైనిక దళాల్లో చేరారు. రెండో ప్రపంచ యుద్ధంలో కుమమోటో వద్ద విధులు నిర్వర్తించారు. 1972లో ఆయన తొలిసారి దిగువ సభకు ఎన్నికయ్యారు. జపాన్ సోషలిస్టు పార్టీకి ఆయన 1993లో చైర్మన్ అయ్యారు. 1994, జూన్ 29వ తేదీన జపాన్ 81వ ప్రధానిగా మురియమ బాధ్యతలు స్వీకరించారు.రెండో ప్రపంచ యుద్ధానికి 50 ఏళ్లు ముగిసిన సందర్భంగా 1995లో జరిగిన కార్యక్రమంలో యురయమ ఓ ప్రకటన చేశారు. తప్పుడు జాతీయ విధానం వల్ల జపాన్ యుద్ధ కాంక్షను ప్రదర్శించినట్లు చెప్పారు. దీంతో జపాన్ ప్రజలు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లినట్లు చెప్పారు. తమ వల్ల అనేక దేశాల ప్రజలు, ముఖ్యంగా ఆసియా దేశాల్లో డ్యామేజ్ ఎక్కువగా జరిగిందన్నారు. 2000 సంవత్సరంలో ఆయన రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు.



# ఉక్రెయిన్ కోసం రంగంలోకి ట్రంప్. పుతిన్‌కు ఫోన్

**వాషింగ్టన్, అక్టోబర్ 17:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధాన్ని ఆపడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలకంగా వ్యవహరించారు. అలాగే రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేందుకు ఆయన తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఆ క్రమంలో ఉక్రెయిన్‌లో శాంతి కోసం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఎలాగైనా ఒప్పించాలని కంకణం కట్టుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే ఉక్రెయిన్‌కు ఆయన బాసటగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌కు దీర్ఘశ్రేణి తోమహాక్ క్షిపణులు భారీగా అందచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఇదే విషయాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ కాల్ ద్వారా వివరించినట్లు ట్రంప్ వెల్లడించారు.శుక్రవారం ట్రంప్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ అంశంపై పుతిన్ ఎలా స్పందించారంటూ ట్రంప్‌ను విలేకర్లు ప్రశ్నించారు. మీ ప్రత్యర్థికి ఇలా భారీగా తోమహాక్ క్షిపణులు అందజేస్తే.. మీకు ఏమైనా అభ్యంతరమా? అంటూ పుతీన్‌ను తాను ప్రశ్నించారని చెప్పారు. దీనిని ఆయన బలంగా వ్యతిరేకించారంటూ పుతిన్ రియాక్షన్‌ను ట్రంప్ వివరించారు. ఈ ఆలోచన పుతిన్‌కు నచ్చలేదని పేర్కొన్నారు.తోమహాక్ అతిదారుణమైన.. అతి విధ్వంసకర ఆయుధమని ఈ సందర్భంగా ట్రంప్ గుర్తు చేశారు. ఈ తరహా దీర్ఘశ్రేణి ఆయుధంతో తమపై దాడి చేయాలని ఎవరూ కోరుకోరన్నారు. మరోవైపు పుతిన్‌తో జరిగిన తన సంభాషణ అద్భుతంగా సాగిందని ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించారు.మరికొద్ది రోజుల్లో హంగేరీ రాజధాని బుడాపెస్ట్‌లో పుతిన్‌తో తాను సమావేశం కానున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధానికి బీజం పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇక ఈ తోమహాక్ క్షిపణుల అంశంపై ట్రంప్‌తో పుతిన్ మాట్లాడారని రష్యా స్పష్టం చేసింది. అయితే ఈ క్షిపణులు ఉక్రెయిన్‌కు అందజేయడం వల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలకు విఘాతం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసినట్లు ట్రంప్‌కు పుతిన్ తెలిపారని పేర్కొంది.



# వన్డే సిరీస్ నుంచి కామెరాన్ గ్రీన్ ఔట్




భారత్ తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. భారత్‌తో వన్డే సిరీస్ ప్రారంభానికి 2 రోజుల ముందు ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా సిరీస్ నుండి వైదొలిగాడు. అతడి స్థానంలో వన్డే సిరీస్ కోసం మార్నస్ లాబుషేన్‌ను ఆస్ట్రేలియా జట్టులోకి తీసుకున్నారు. కండరాల గాయం వల్ల కామెరూన్ గ్రీన్ భారత్‌తో జరిగే వన్డే సిరీస్ నుంచి వైదొలిగాడు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మకమైన యాషెస్ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా సెలెక్టర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకూడదు అనుకుంటున్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో "కామెరాన్ గ్రీన్ కొంతకాలం పాటు రెస్ట్ తీసుకుంటాడు. ఆ తర్వాత యాషెస్ సిరీస్‌కు సిద్ధం కావడానికి షెఫీల్డ్ షీల్డ్ మూడో రౌండ్‌లో ఆడటానికి అవకాశం ఉంటుందని" ఆసీస్ మేనేజ్‌మెంట్ ఓ ప్రకటనలో పేర్కొంది. కామెరూన్ గ్రీన్ స్థానంలో మార్నస్ లాబుషేన్‌ను ఆస్ట్రేలియా వన్డే జట్టులోకి తీసుకున్నారు. గురువారం క్వీన్స్‌లాండ్ తరపున షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో 159 పరుగులు చేశాడు. దేశవాళీ సీజన్‌లో లాబుషేన్ కు ఇది నాల్గవ సెంచరీ. 31 ఏళ్ల లాబుషేన్ 66 అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌లలో ఆసీస్‌కు ఆడాడు. ఇందులో 34.64 సగటుతో, 83.56 స్ట్రైక్ రేట్‌తో 1871 పరుగులు సాధించాడు. లబుషేన్ భారత్‌తో 15 వన్డే మ్యాచ్‌లు ఆడాడు, అందులో 13 ఇన్నింగ్స్‌లలో 474 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ శతకాలు ఉన్నాయి. లాబుషేన్ 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై 58 పరుగులు చేశాడు. భారత్ – ఆస్ట్రేలియా వన్డే సిరీస్ జట్టు భారత్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, యశస్వి జైస్వాల్. ఆస్ట్రేలియా: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కోనోలీ, అలెక్స్ కేరీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, మార్నస్ లాబుషేన్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్‌షా, ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, మాథ్యూ కునెమాన్, జోష్ ఫిలిప్. భారత్ – ఆస్ట్రేలియా వన్డే సిరీస్ షెడ్యూల్‌మొదటి వన్డే – అక్టోబర్ 19వ తేదీన (పెర్త్)రెండవ వన్డే – అక్టోబర్ 23వ తేదీన (అడిలైడ్)మూడవ వన్డే – అక్టోబర్ 25వ తేదీన (సిడ్నీ)భారత్ – ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లోని 3 మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. ఉదయం 8:30 గంటలకు కెప్టెన్లు టాస్‌కు వస్తారు.

# కోహ్లీ చరిత్ర సృష్టిస్తారా?

భారతదేశ దిగ్గజ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్ళలో ఒకరు. విరాట్ దాదాపు 7 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. కోహ్లీ అక్టోబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. విరాట్ టెస్ట్, టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడతారు. కోహ్లీని మళ్లీ ఇండియన్ జెర్సీలో చూడటానికి అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. అదే సమయంలో, ఆస్ట్రేలియాలో విరాట్ 4 పెద్ద రికార్డులు ఎదురు చూస్తున్నాయి. వాటిని అతను తన పేరు మీద రాసుకోనున్నారు. కుమార్ సంగాకర (14,234)ని వన్డేల్లో పరుగుల పరంగా అధిగమించి, విరాట్ కోహ్లీ వన్డే చరిత్రలో రెండో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్ కావచ్చు. సంగాకర వన్డేల్లో 14,234 పరుగులు చేశాడు. అదే సమయంలో, విరాట్ ఇప్పటివరకు 14,181 పరుగులు చేశాడు. కోహ్లీ, సంగాకర కంటే కేవలం 54 పరుగులు దూరంలో ఉన్నాడు, ఇది విరాట్ ఒక పెద్ద ఇన్నింగ్స్‌లో సాధించగలిగే ఒక మైలురాయి. విరాట్ కోహ్లీ వన్డే మ్యాచ్‌లలో 1,484 ఫోర్లు కొట్టాడు. 1,500 ఫోర్లు పూర్తి చేయడానికి కేవలం 16 ఫోర్లు మాత్రమే అవసరం. ఆస్ట్రేలియాలో విరాట్ 16 ఫోర్లు కొట్టడం ద్వారా ఒక ప్రత్యేకమైన విజయాన్ని తన పేరు మీద చేసుకోవచ్చు, ఇది అతని అద్భుతమైన వన్డే కెరీర్‌ను చూపుతుంది. విరాట్ కోహ్లీ ప్రస్తుతం సచిన్ టెండూల్కర్ సరసన ఉన్నాడు, ఎందుకంటే ఇద్దరు దిగ్గజ బ్యాట్స్‌మెన్‌లు ఒక్కో ఫార్మాట్‌లో 51 సెంచరీలు సాధించారు. టెండూల్కర్ టెస్ట్ క్రికెట్‌లో 51 సెంచరీలు సాధించగా, కోహ్లీ వన్డేల్లో ఈ ఘనత సాధించాడు. మరో సెంచరీ సాధించడంతో, విరాట్ కోహ్లీ ఒక ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డును బద్దలు కొట్టి సచిన్ టెండూల్కర్‌ను అధిగమిస్తాడు. విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు చేసిన మొదటి బ్యాట్స్‌మన్ కావచ్చు. విరాట్ ఆస్ట్రేలియాలో ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో అతను 47.17 అద్భుతమైన సగటుతో 802 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాలో 1000 వన్డే పరుగులు పూర్తి చేయడానికి విరాట్‌కు 198 పరుగులు అవసరం. విరాట్ ఈ 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పరుగులు పూర్తి చేస్తారని అందరూ ఆశిస్తున్నారు.



# బుమ్రా లేకుండా బరిలోకి టీమ్ ఇండియా




భారత్ –ఆస్ట్రేలియా మధ్య మొదటి వన్డే మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్లో జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా నిలిచిన తర్వాత టీమ్ ఇండియా తన మొదటి వన్డే సిరీస్ ఆడనుంది. ఇది శుభమన్ గిల్ కెప్టెన్గా మొదటి వన్డే సిరీస్ కూడా కానుంది, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ కూడా చర్చనీయాంశంగా మారనున్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమ్ ఇండియాలో యువత మరియు అనుభవం అద్భుతమైన కలయిక ఉంది. చాలా కాలంగా రోహిత్ శర్మ మరియు శుభ్‌మన్ గిల్ జోడీ వన్డేలలో ఓపెనింగ్ చేస్తూ వస్తున్నారు. గిల్ ప్రస్తుతం కెప్టెన్గా ఇంగ్లాండ్తో జరిగిన టెస్ట్ మ్యాచ్లో అద్భుత ప్రదర్శన చేశాడు, అక్కడ అతను 754 పరుగులు చేశాడు. ఇప్పుడు కెప్టెన్గా తన మొదటి వన్డే సిరీస్లో కూడా అలాంటి ప్రదర్శననే ఆశిస్తున్నారు. రోహిత్ శర్మ గత కొంతకాలంగా విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు, అదే సమయంలో విరాట్ కోహ్లీ మరోసారి నంబర్–3 స్థానంలో ఆడనున్నాడు. అతను ఛాంపియన్స్ ట్రోఫీలో 54 కంటే ఎక్కువ సగటుతో 218 పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా టాప్ స్కోరర్ (243 పరుగులు) అయిన శ్రేయాస్ అయ్యర్ నంబర్–4 స్థానంలో బాధ్యతలను నిర్వర్తించవచ్చు, అతను వన్డే జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. ఐదవ స్థానంలో 56.48 సగటుతో ఉన్న కెఎల్ రాహుల్ ఈసారి కూడా నంబర్–5 బాధ్యతను స్వీకరించవచ్చు మరియు వికెట్ కీపర్ పాత్రను కూడా పోషిస్తాడు. అక్షర్ పటేల్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్తో పాటు వైట్ బాల్ మ్యాచ్లలో మంచి బ్యాటింగ్ కూడా చేశాడు. ఈ సంవత్సరం అతను ఇంగ్లాండ్తో జరిగిన వన్డే సిరీస్లో 53 సగటుతో పరుగులు చేశాడు. అదే సమయంలో, నితీష్ కుమార్ రెడ్డికి ఫాస్ట్ బౌలింగ్ ఎంపికగా %ాణ×% అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. అతను జట్టులో నాల్గవ ఫాస్ట్ బౌలర్ పాత్రను పోషిస్తాడు. బౌలింగ్ దాడికి మహ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తాడు. రెండో ఫాస్ట్ బౌలర్ అర్ష్దీప్ సింగ్ కావచ్చు, అతని లెఫ్ట్–ఆర్మ్ యాంగిల్ ఆస్ట్రేలియా పిచ్లపై ప్రభావవంతంగా ఉండవచ్చు, అలాగే అతని వద్ద స్వింగ్ కూడా ఉంది. మూడవ ఫాస్ట్ బౌలింగ్ స్లాట్ కోసం ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రానా మధ్య పోటీ ఉంటుంది. జట్టు ప్రధాన స్పిన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ కావచ్చు. ఈ సిరీస్లో బుమ్రా ఆడటం లేదని, ఎందుకంటే అతనికి విశ్రాంతినిచ్చారు. భారతదేశం యొక్క సాధ్యమైన ప్లేయింగ్ ఎలెవన్: శుభమన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రానా/ప్రసిద్ధ్ కృష్ణ




# టీమిండియా కొత్త జెర్సీ ఆవిష్కరణ

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు, టీం ఇండియా కొత్త వన్డే జెర్సీని వెల్లడించారు. ఇది మునుపటి కంటే చాలా భిన్నంగా కనిపిస్తుంది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో ధృవ్ జురెల్, నితీష్ రెడ్డి టీం ఇండియా కొత్త వన్డే జెర్సీని ధరించి కనిపించారు. ఈ జెర్సీ భుజాలపై త్రివర్ణ పతాక ఛాయలు, ముందు భాగంలో కొత్త స్పాన్సర్ లోగో ఉన్నాయి. టీం ఇండియా జెర్సీకి అపోలో టైర్స్ కొత్త స్పాన్సర్. డ్రీమ్11తో బీసీసీఐ విడిపోయిన తర్వాత, టైర్ల కంపెనీ టీం ఇండియాను సొంతం చేసుకోవడానికి భారీ బిడ్ వేసింది. ఇది టీం ఇండియా కొత్త జెర్సీలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల చివరి ఆస్ట్రేలియా పర్యటన కావచ్చు. ఈ ఇద్దరు సీనియర్ ప్లేయర్లు 2027 వరకు వన్డేలు ఆడతారు. టీం ఇండియా రాబోయే రెండేళ్లలో ఆస్ట్రేలియాలో పర్యటించే అవకాశం లేదు.

# అమ్మకానికి ఆర్‌సీబీ.. లిస్ట్‌లో ఆరు కంపెనీలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 (ఐపీఎల్) ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కొత్త యజమాని కోసం వెతుకుతోంది. ఈ ఫ్రాంచైజీ విలువ ప్రస్తుతం దాదాపు %వి%2 బిలియన్లు (సుమారు రూ. 17,587 కోట్లు) ఉంది. క్రిక్‌బజ్ ప్రకారం, ఆరు కంపెనీలు ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోవడానికి ఆసక్తిని వ్యక్తం చేశాయి. ఆర్‌సీబీ మాతృ సంస్థ డియాజియో గ్రేట్ బ్రిటన్ విక్రయించాలని నిర్ణయించుకుంటే, ఈ కంపెనీలు జట్టును సొంతం చేసుకోవడానికి పోటీ పడవచ్చు. వీటిలో ఇప్పటికే ఐపీఎల్ జట్టును కలిగి ఉన్న కంపెనీ కూడా ఉంది. నివేదికల ప్రకారం, బ్రిటిష్ మద్యం కంపెనీ చివరి నిమిషంలో తన మనసు మార్చుకోవచ్చని భావిస్తున్నారు. అయితే, కంపెనీ వాటాదారులు ఐపీఎల్ జట్టు కొనసాగింపుతో పెద్దగా సంతోషంగా లేరని ఊహాగానాలు ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఆర్‌సీబీ అమ్మకానికి సంబంధించి ప్రస్తుతం డియాజియోతో చర్చలు జరుపుతున్న భారతీయ, అమెరికన్ సంస్థలలో అదానీ గ్రూప్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్, అదార్ పూనవల్లా ఉన్నాయి. అమెరికాకు చెందిన రెండు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు కూడా ఆసక్తి చూపుతున్నాయి. ఢిల్లీకి చెందిన ఒక వ్యాపారవేత్త కూడా ఈ రేసులో చేరాడు. పూనావాలా కుటుంబం గతంలో ఐపీఎల్ జట్టును సొంతం చేసుకునే అవకాశాన్ని అన్వేషించింది. 2010లో లలిత్ మోడీ నాయకత్వంలో ఐపీఎల్ విస్తరణ సమయంలో అదార్ తండ్రి సైరస్ దాదాపుగా ఐటీటీని సొంతం చేసుకున్నాడు. కానీ, చివరికి సహారా, రెండెజౌస్ స్పోర్ట్స్ బిడ్‌ను గెలుచుకున్నాయి. అయితే, పూణే, కొచ్చిలో ఉన్న ఈ రెండు జట్లు ఎక్కువ కాలం కొనసాగలేదు. అమెరికాకు చెందిన రెండు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు కూడా ఆసక్తి చూపుతున్నాయి. ఢిల్లీకి చెందిన ఒక వ్యాపారవేత్త కూడా ఈ రేసులో చేరాడు. పూనావాలా కుటుంబం గతంలో ఐపీఎల్ జట్టును సొంతం చేసుకునే అవకాశాన్ని అన్వేషించింది. 2010లో లలిత్ మోడీ నాయకత్వంలో ఐపీఎల్ విస్తరణ సమయంలో అదార్ తండ్రి సైరస్ దాదాపు ఐటీటీని సొంతం చేసుకున్నాడు. కానీ చివరికి సహారా, రెండెజౌస్ స్పోర్ట్స్ బిడ్‌ను గెలుచుకున్నాయి. పూణే, కొచ్చి జట్లు ఎక్కువ కాలం నిలవలేదు. ఐపీఎల్‌పై అదానీ గ్రూప్ ఆసక్తి అందరికీ తెలిసిందే. 2022లో బీసీసీఐ రెండు కొత్త జట్లను విక్రయించినప్పుడు అదానీ గ్రూప్ అహ్మదాబాద్ జట్టును కొనుగోలు చేయడంలో విఫలమైంది. జిందాల్ గ్రూప్ ఢిల్లీ క్యాపిటల్స్‌లో 50 శాతం వాటాను కలిగి ఉంది. అది ఆర్‌సీబీ కోసం బిడ్డింగ్ చేస్తే కంపెనీ నుంచి నిష్క్రమించాల్సి ఉంటుంది. కొనుగోలు చేయాలా వద్దా అని నిర్ణయించే అతిపెద్ద అంశం దాని విలువ. డియాజియో 2 బిలియన్లకు వేలం వేస్తోంది. ఐపీఎల్ ఫ్రాంచైజీ అంత విలువైనది కాగలదా అనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. జియోస్టార్ 500 మిలియన్ల సబ్‌స్క్రైబర్‌లను అధిగమించిందని ప్రకటించడం వల్ల జట్టు విలువ పెరుగుతుందని ఒక అభిప్రాయం. కంపెనీ నెలకు రూ.100 వసూలు చేస్తే, అది నెలకు దాదాపు రూ. 50 బిలియన్లు (సుమారు రూ. 5,000 కోట్లు) సంపాదిస్తుంది.

# కగిసో రబాడను విడుదల చేయనున్న గుజరాత్

2026 మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ ఈ 5 మంది ఆటగాళ్లను విడుదల చేయనుందని సమాచారం. ఆ 5 మంది ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది. కగిసో రబాడ గుజరాత్ టైటాన్స్ అతన్ని రూ. 9.25 కోట్లకు కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను కేవలం 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల దక్షిణాఫ్రికాకు తిరిగి వచ్చినప్పుడు అతను సంచలనం సృష్టించాడు. ఆ సమయంలో అతను డ్రగ్ కేసులో కూడా చిక్కుకున్నాడు. అతను మంచి బౌలర్ అయినప్పటికీ, అతను కాంబినేషన్‌లో లేడు. కాబట్టి గుజరాత్ అతన్ని విడుదల చేయవచ్చు. కరీం జనత్ గుజరాత్ అతన్ని రూ. 75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే, విదేశీ ఆటగాడి స్థానంలో అతను అవసరం లేనందున గుజరాత్ అతన్ని విడుదల చేయాలని కోరుకుంటుంది. అతని స్థానంలో విదేశీ ఆల్ రౌండర్‌ను కొనుగోలు చేయాలని వారు ప్లాన్ చేస్తారు. జెరాల్డ్ కోయెట్జీ గత సీజన్‌లో కూడా అతను పేలవమైన ప్రదర్శన కనబరిచాడు. 4 మ్యాచ్‌ల్లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అతను తరచుగా గాయపడుతుండటం వలన గుజరాత్ అతన్ని విడుదల చేయాలని యోచిస్తోంది. గుజరాత్ అతన్ని రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేయడం గమనార్హం. ఇషాంత్ శర్మ వయసు మీద పడుతుంది. కానీ అతను ఇంకా బాగా బౌలింగ్ చేస్తున్నాడు. మరోవైపు, అతని ఫిట్‌నెస్ పెద్ద సమస్య అవుతుంది.



గుజరాత్ టైటాన్స్ జట్టులో శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్, మహ్మద్ సిరాజ్, ప్రసిత్ కృష్ణ వంటి స్టార్ ఆటగాళ్లు ఉండగా, కొద్దిమంది ఆటగాళ్లను మాత్రమే మినీ వేలానికి విడుదల చేస్తారు. 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు పాయింట్ల పట్టికలో బెంగుళూర్, పంజాబ్, ముంబై తర్వాత నాల్గవ స్థానంలో నిలిచింది. ఆ జట్టు 2022లో ఛాంపియన్‌షిప్ గెలుచుకుని 2023లో ఫైనల్‌కు చేరుకుంది. ఈ రెండింటినీ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో గుజరాత్ ఆడింది. 2024లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. 2024లో గుజరాత్ ప్లేఆఫ్‌కు చేరుకోలేదు. 2025 సీజన్‌లో వారు ప్లేఆఫ్‌కు చేరుకున్నారు. అద్భుతమైన టాప్–ఆర్డర్, మిడిల్–ఆర్డర్ బ్యాటింగ్ ఉన్నప్పటికీ, వారు ఫాస్ట్ బౌలింగ్‌తో నిరాశ చెందారు. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ వంటి అద్భుతమైన భారతీయ ఫాస్ట్ బౌలర్లు ఉన్నప్పటికీ, విదేశీ బౌలర్ల అవసరం ఉంది. రబాడకు బ్యాకప్ ప్లేయర్ కూడా అవసరం. ఆ విషయంలో

నిజాలు నిగ్గు తేల్చే

చర్చ

తెలుగు దిన పత్రిక




# ఎల్లమ్మ సినిమా హీరోగా దేవిశ్రీప్రసాద్

### కోడై కూస్తున్న సోషల్ మీడియా



బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయుకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం.ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.


# సామ్రాజ్యం ప్రోమో విడుదల చేసిన ఎన్టీఆర్

తమిళ అగ్ర హీరో శిలంబరసన్ టీఆర్ అలియాస్ శింబు హీరోగా జాతీయ అవార్డు దర్శకుడు, క్రియేటివ్ జీనియస్ వెట్రిమారన్ తెరకెక్కిస్తున్న చిత్రం అరసన్. తెలుగులో సామ్రాజ్యం పేరుతో రానుంది. తాజాగా ఈ చిత్రం ప్రోమోను యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఎక్స్ ద్వారా శుక్రవారం ఉదయం విడుదల చేశారు. ఇంకా షూటింగ్ పూర్తిగా పట్టాలెక్కని ఈ చిత్రం ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ కథతో రూపొందుతుండగా అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా విడుదల చేసిన ప్రోమో 4 నిమిషాలకు పైగా ఉండడమే గాక చూస్తే చాలా రా అండ్ రస్టిక్ లాగా ఉంది. హత్యా నేరం అభియోగంతో కోర్టుకు వచ్చిన హీరో జడ్జి ముందు నాకేమీ తెలియదు నన్ను ఇరికించారు అని చెబుతూనే మరో వైపు యంగ్ హీరో ముగ్గురిని నరికి చేతులు కడిగే సన్నివేశాలను ప్రజెంట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా బాగానే ఉంది. ప్రోమో ఆరంభఃలో జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ఎంట్రీ అతనితో హీరో మాట్లాడే డైలాగ్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా నా స్టోరీని ఎవరితో చేపిద్దామనుకుంటున్నారు.. ఎన్టీఆర్‌తో చేపించండి కుమ్మేస్తాడు అంటూ శింబ ఉచెప్పే డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. గతంలో వెట్రిమారన్, ధనుష్ కాంబోలో వచ్చిన వడ చెన్నై సినిమాను యూనివర్స్‌గా మార్చి అందులో ఓ పార్ట్‌గా ఈ సినిమాను తీసుకు వస్తున్నారు. ఇదిలాఉంటే ఈ చిత్రంలో సమంత, కీర్తి సురేశ్, సాయి పల్లవిలు ముగ్గురిలో ఇద్దరు కథానాయికలుగా చేయనున్నట్లు తెలుస్తోంది.




# 650 కోట్లను దాటేసిన కాంతారా

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇప్పటికే ఇప్పటికే రూ.650 కోట్లను అలవోకగా దాటి బాహుబలి ది బిగినింగ్ రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం తాజాగా గదర్ 2 రికార్డును అధిగమించింది. గదర్ 2 చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.700 కోట్ల వసూళ్లను సాధించగా.. ఈ రికార్డును చెరిపివేస్తూ.. కాంతార రూ.717 కోట్లతో దూసుకుపోతుంది. దీంతో దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-20 చిత్రాల్లో కాంతార 16వ స్థానానికి ఎగబాకింది. 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో రెండో ప్లేస్ దక్కించుకుంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా గుల్షన్ దేవయ్య, జయరాజ్ కీలక పాత్రల్లో నటించారు.




# దీపాల వెలుగుల్లో మరింత అందంగా బుట్టబొమ్మ!





మేడం సార్ మేడమ్ అంతే అని పూజా హెగ్డేను ఇందుకే అంటారు కావచ్చు.. తాజాగా పూజా హెగ్డేకి సంబంధించి హాట్ ఫొటోస్ వైరలవుతున్నాయి. పూజా హెగ్డే తాజాగా దివాళి సందర్భంగా బాలీవుడ్ ఫిలిం ప్రొడ్యూసర్ రమేష్ తౌరాణి ఇచ్చిన దివాలీ పార్టీలో మెరిసింది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా రమేష్ తౌరాణి దీవాలీ పార్టీ కోసం ఎంతోమంది బాలీవుడ్ సెలబ్రిటీలను ఆహ్వానించారు. అలా ఈ పార్టీకి ఎంతోమంది బాలీవుడ్ సెలబ్రిటీలు వచ్చారు. అందులో భాగంగానే ఈ పార్టీకి పూజా హెగ్డే కూడా వెళ్ళింది. ఈ పార్టీలో రెడ్ కలర్ డ్రెస్ లో పూజా హెగ్డే అందాలు ఆరబోసింది. స్లీవ్ లెస్ డ్రెస్ తో పార్టీలో ఉన్న అందరిలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. అయితే ఈ ఫోటోలను పూజా హెగ్డే తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో కూడా షేర్ చేసింది. అంతేకాదు దీపావళి మొత్తం ఇక్కడే ఉంది అన్నట్లుగా "దివాళి ఇస్ హియర్" అని క్యాప్షన్ ఇచ్చింది. పూజా హెగ్డే ని ఈ డ్రెస్ లో చూడడానికి రెండు కళ్ళు చాలడం లేదు అంటూ ఈ ఫోటోలు చూసినా అభిమానులు మైమరచిపోతున్నారు.చాలామంది ఈ ఫోటోలు చూసి రెడ్ మిర్చిలా హాట్ హాట్ గా ఉన్నావు.. గార్జియస్ అద్భుతంగా ఉన్నావు..రెడ్ డ్రెస్ లో నిన్ను చూస్తుంటే మా మతిపోతుంది అంటూ చాలామంది ఫైర్ ఎమోజిస్ తో కామెంట్లు పెడుతున్నారు. ఈ రెడ్ కలర్ డ్రెస్ లో పూజా హెగ్డే ఆత్మవిశ్వాసం మరింత రెట్టింపు అయ్యింది..రెడ్ డ్రెస్ లో బుట్ట బొమ్మలా కనిపిస్తున్న పూజ హెగ్డే ని అలా చూస్తూ ఉండిపోతున్నారు ఫాలోవర్స్. అంతేకాకుండా తన రొమాంటిక్ లుక్ తో స్మైలింగ్ ఫేస్ తో చూసే వాళ్లందర్నీ తన చూపుతోనే కట్టిపడేస్తుంది. ఈ డ్రెస్సు లో పూజ హెగ్డే ఫ్యాషన్ తో పాటు ట్రెడిషన్ ని కూడా ఎంత ఫాలో అవుతుందో అర్థం చేసుకోవచ్చు.గ్లామర్ గా కనిపించడంతోపాటు ట్రెడిషన్ ని ఫాలో అవుతూ పూజ హెగ్డే వేసుకున్న డ్రెస్సు పై చాలా మంది కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. అలా ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా ఉండే పూజ హెగ్డే తాజా స్టైలిష్ ఫోటోలకి మాత్రం చాలా మంది అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక గత కొద్ది రోజులుగా చూసుకుంటే పూజ హెగ్డే కెరియర్ కాస్త డౌన్ ఫాల్ అయింది అని చెప్పుకోవచ్చు. వరుస ఫ్లాపుల వల్ల ఆమె కెరియర్ కాస్త ఇరుకున పడింది. ఈ హీరోయిన్ ఈ మధ్యనే రజినీకాంత్ కూలీ మూవీలో మోనికా అనే స్పెషల్ సాంగ్ చేసింది. ఈ సాంగ్ ఇంటర్నెట్ లో ఎంత వైరల్ అయిందో చెప్పనక్కర్లేదు. కూలీ మూవీతో మళ్లీ సినిమాలలో బిజీ అయిపోయిన పూజ హెగ్డే చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. అలా దుల్కర్ సల్మాన్ తో చేస్తున్న లవ్ స్టోరీ మూవీతో పాటు రాఘవ లారెన్స్ కాంచన 4 లో కూడా నటిస్తోంది. అలాగే బాలీవుడ్ లో హై జవానీ తో ఇష్క్ హెూనా హై అనే మూవీలో కూడా చేస్తుంది..

# 'జటాధర' ట్రైలర్..

## ఇది ధన పిశాచి ఆట

టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఎప్పుడు విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటారన్న విషయం తెలిసిందే. ఇప్పుడు సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ జటాధరలో యాక్ట్ చేస్తున్నారు. థ్రిల్లర్ అంశాలతో.. డివోషనల్ టచ్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్స్, లుక్స్, సాంగ్స్, టీజర్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఆడియన్స్ లో సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు ఆ జోష్ తో మేకర్స్.. ట్రైలర్ ను శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు. సూపర్ స్టార్ మహేష్ బాబు చేతుల మీదుగా సోషల్ మీడియాలో ట్రైలర్ ను రిలీజ్ చేయించారు మేకర్స్. గూస్ బంప్స్ తెప్పించే సీన్స్ తో ట్రైలర్ స్టార్ట్ అవ్వగా.. బ్యాక్ గ్రౌండ్ లో ఆసక్తి రేపే డైలాగ్ వచ్చింది. పూర్వం ధనాన్ని భూమిలో దాచి పెట్టి మంత్రాలతో బంధనాలు వేసేవారు. వాటిలో భయంకరమైనది పిశాచి బంధనం అంటూ బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హాను చూపించారు మేకర్స్. ఈ సినిమాతో ఆమె టాలీవుడ్ లోకి వస్తోంది. ఆ తర్వాత సుధీర్ బాబు స్టైలిష్ లుక్ లో ఎంట్రీ ఇచ్చారు. పారానార్మల్ కార్యకలాపాలను నమ్మని పారానార్మల్ పరిశోధకుడిగా కనిపించారు. ధన పిశాచి మేల్కొన్నాడని తెలుసుకుని ఆమెను ఆపడానికి మార్గాలు కనుగొనడం ప్రారంభిస్తారు. దెయ్యాలను వేటాడే హీరో.. అతడి చుట్టూ జరిగే ధన పిశాచి ఆట.. ఇదే మూవీగా తెలుస్తోంది. అయితే సుధీర్ బాబు




# తండ్రి అయ్యాక లుక్ మార్చిన మెగాహీరో

మెగా హీరో వరుణ్ తేజ్ సినిమాల పరంగా కాస్త ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. అయితే వ్యక్తిగతంగా మాత్రం ఆయన ప్రేమించిన అమ్మాయిని వివాహం చేసుకుని వైవాహిక జీవితంలో చాలా సంతోషంగా ఉన్నాడు. ఇటీవలే తండ్రి అయిన వరుణ్ తేజ్ పూర్వ ఉత్తేజంతో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. గత నెలలో వరుణ్ తేజ్ భార్య లావణ్య త్రిపారి కొడుకుకు జన్మనిచ్చింది. ఇటీవలే దసరా సందర్భంగా వరుణ్ తేజ్ దంపతులు తమ కొడుకుకి వాయువ్ తేజ్ కొణిదెల అనే పేరు పెట్టారు. కొడుకు పుట్టిన సమయంలో సినిమాలకు బ్రేక్ తీసుకున్న వరుణ్ తేజ్ తిరిగి షూటింగ్‌కు హాజరు కాబోతున్నాడు. తన తదుపరి సినిమాకు సంబంధించిన పనులతో, రాబోయే సినిమాల కోసం స్క్రిప్ట్ వింటూ వరుణ్ తేజ్ బిజీ బిజీ అయ్యాడు. ఈ సమయంలో ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఈ పోటో వైరల్ అవుతోందివరుణ్ తేజ్ స్టైలిష్ లుక్ వైరల్ సాధారణంగానే వరుణ్ తేజ్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తూ ఉంటాడు. ఈసారి అంతకు మించి అన్నట్లుగా వరుణ్ తేజ్ అల్ట్రా మోడ్రన్ లుక్‌లో కనిపిస్తున్నాయి. క్లోజప్‌లో వరుణ్ తేజ్ ఏకంగా బాలీవుడ్, హాలీవుడ్ రేంజ్‌లో ఉన్నాడంటూ




Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com